జనరాజకీయం కోసం... ₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 4 సంచిక - 20 పక్షపత్రిక నవంబర్ 1-15, 2013





# రాష్ట్రంలో వాన బీభత్సం...



ప్రకాశం జిల్లా ఎదురాళ్లపాడు ముసి వాగులో
చిక్కుకున్న బస్సు పైనెక్కి సహాయం కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు



గుంటూరు జిల్లా నరసరావుపేటలో వరదలో చిక్కుకున్న
బస్సులోని ప్రయాణికులను రక్షిస్తున్న అధికారులు, ప్రజలు



[illegible]నగర్‌లో వరద నీటిలో చిక్కుకున్న ఇళ్లు



జన రాజకీయం కోసం...
లోక్‌సత్తా టైమ్స్
పక్షపత్రిక నవంబర్ 1-15, 2013
సంపుటి - 4 సంచిక - 20

## లోపలి పేజీల్లో...

28.63 లక్షల ఎకరాల్లో పంట నష్టం ..........5
సెస్సుని మింగి రైతుల్ని ముంచుతారా? ......7
స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య ..............8
అభిరుచి మేరకు గ్రంథాలయాల్లో పుస్తకాలు ........10
చిన్న బడుల్లో చిన్నారులెక్కడ? ................12
నగరంలో అభయపై అత్యాచారం .................13
రాష్ట్రరాజధానిలో అతీగతీలేని సీసీ కెమెరాలు .......14
వ్యాపారానికి బెంగుళూరే అత్యుత్తమం ..............16
తెలంగాణపై అఖిలపక్షం నిష్ప్రయోజనం ..........20
కేంద్రమంత్రుల బృందాన్ని బహిష్కరిస్తున్నాం ........22
సామరస్య పరిష్కారాన్ని సాధించాలి ...........23
నా అన్నదమ్ముల్లో ఒకరినే ఎంచుకోవాల్సిన నిర్బంధం నాకెందుకు? ............................24
భారత్ నిర్మాణ్ అమలు తీరుతెన్నులు ............26
జిల్లా వార్తలు ..............................................30

## సంపాదకవర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

సంపాదక వర్గం
పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : కె. శ్రీలత
ఫోటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# సివిల్ సర్వీసులకు బంధ విముక్తి

## సంపాదకీయం

మన దేశంలో సివిల్ సర్వీసులకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. పాలన చేసే ప్రభుత్వాలు అడ్డదారులు తొక్కకుండా చట్టబద్ధమైన పాలన అందించడానికి ఈ వ్యవస్థ ఉద్దేశించబడింది. అందుకే రాజ్యాంగం ఈ సర్వీసులకు ప్రత్యేక రక్షణలు కల్పించింది. అయినా రాజకీయం ఈ సర్వీసుల్ని లొంగ దీసుకోడానికి రకరకాల మార్గాలను వినియోగించు కుంటున్నది. అవినీతిలో సివిల్ సర్వీసు వారిని భాగస్వాములను చేసే మార్గాలను అధికారంలో వున్న ప్రభుత్వాధి నేతలు కృతకృత్యులవుతున్నారు. దేశంలో అనేక కుంభకోణాలలో నేతలతో పాటు ఉన్నతాధికారులు కూడా కలగలసి వుండడం దీనిని స్పష్టం చేస్తున్నది. ఇలా రాజకీయ నేతలు - ఉన్నతాధికారులు- పారిశ్రామిక వేత్తల కుమ్మక్కు సాగిపోతున్నది.

అధికారంలో వున్న నేతలు తమ ఆజ్ఞలను పాటించని అధికారులపై ట్రాన్‌ఫర్ వేటులు పరిపాటి అయ్యాయి. క్రమశిక్షణా బెదిరింపులు నిత్యకృత్యం అయ్యాయి. సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ఉద్దేశించబడింది.

సుప్రీంకోర్టు తీర్పు వల్ల ప్రధానమైన పాలనా సంస్కరణలు తప్పనిసరి కానున్నాయి.

మొదటిది బదిలీలకు సంబంధించినది. అధికార రాజకీయ నేతలు తమ ఇష్టారాజ్యంగా బదిలీలు చేసే అవకాశాన్ని తొలగించడం. దీనికోసం నిర్దిష్ట కాలవ్యవధి పూర్తి అయిన తర్వాతే బదిలీలు జరిపే ఏర్పాటు జరగాలని ఈ తీర్పు స్పష్టం చేసింది. రెండవది మౌఖిక ఆదేశాలనే ఉత్తర్వులుగా స్వీకరించే స్థితిని తొలగించడం. ఉన్నతాధికారులు ఇచ్చే తాఖీదులన్నీ రాత పూర్వకంగానే వుండాలని సూచించింది. దీనివల్ల రాజకీయ నేతల మౌఖిక ఆదేశాల ఒత్తిళ్ల నుండి అధికార యంత్రాంగానికి విముక్తి కలుగుతుంది.

పార్లమెంటు ఒక చట్టం చేసే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఉన్నతాధికారుల పోస్టింగులు, బదిలీలు క్రమశిక్షణా చర్యలను క్రమబద్ధం చెయ్యడానికి ప్రస్తుతం సర్వీసులో వున్న సివిల్ సర్వీసు అధికారులతో సివిల్ సర్వీసెస్ బోర్డును ఏర్పాటు చేసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది.

సుప్రీం కోర్టు తాను ఇచ్చే ఆదేశాలు సుపరిపాలనకు పారదర్శకతకు జవాబుదారీతనానికి దోహదం చేస్తాయని స్పష్టం చేసింది.

ఈ తీర్పు పార్లమెంటు అధికారులను సుప్రీంకోర్టు అతిక్రమిస్తుందన్న వాదనలకు తావు లేకుండా మొదటి పాలనా సంస్కరణల సంఘం, రెండవ పాలనా సంస్కరణల సంఘాలు చేసిన సిఫారసులను సుప్రీం కోర్టు ఉటంకించింది. ఈ కమిటీలు పోస్టింగులకు నిర్ణీత గడువును, రాజకీయ జోక్యాన్ని నిరోధించడం మౌఖిక ఉత్తర్వులకు తావు లేకుండా చెయ్యడం బదిలీలపై చట్టబద్ధ బోర్డుల ఏర్పాటును సూచించాయిన పేర్కొంది. సుప్రీం కోర్టు తీర్పు సుపరిపాలనకు మరో మెట్టుగా స్వాగతించదగింది. ◆




# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

**ఫోన్ నంబర్లు :**
***040- 23311817, 23311819, 23311820, 23312829***
**ఫ్యాక్స్ : *040-23310612***

*accountsdept@loksatta.org*
*loksattatimeslsp@gmail.com*

## చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

విడి ప్రతి : రు. 10 ,
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# 28.63 లక్షల ఎకరాల్లో పంట నష్టం

- 11.79 లక్షల ఎకరాల్లో వరి..
- 14.93 లక్షల ఎకరాల్లో పత్తి
- ఒక్క నల్లగొండ జిల్లాలోనే 5.42 లక్షల ఎకరాల్లో పంటలు నీటిపాలు

వారం రోజులుగా రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన వర్షాలు రైతన్నను నిండా ముంచాయి. వర్షాల వల్ల చోటుచేసుకున్న పంట నష్టం రోజురోజుకూ పెరుగుతోంది. తాజాగా అక్టోబరు 28 నాటికి ఈ నష్టం 28.63 లక్షల ఎకరాలకు చేరింది. చేతికందాల్సిన పంట చేనులోనే పాడవడంతో రైతులు అల్లాడుతున్నారు. పంట నష్టం పరిశీలనకు జిల్లాలకు వెళ్లిన వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తమ అంచనాల కన్నా నష్టం చాలా ఎక్కువగా ఉందన్నారు. వర్షాలు మొదలైన మూడోరోజు నుంచి వ్యవసాయ శాఖ పంట నష్టం ప్రాథమిక అంచనాలను రూపొందిస్తూ వచ్చింది. తొలుత 5 లక్షల ఎకరాలు, రెండో రోజుకు 10 లక్షల ఎకరాలు, మూడో రోజు 20 లక్షల ఎకరాలు.. ఇలా అంచనాలు పెరిగిపోతూ చివరకు 28.63 లక్షల ఎకరాలకు చేరుకున్నాయి. 14.93 లక్షల ఎకరాల్లో పత్తి, 11.79 లక్షల ఎకరాల్లో వరి నీట మునిగాయి. మిగతా 1.91 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, వేరుశెనగ తదితర పంటలకు నష్టం వాటిల్లింది. కోస్తా జిల్లాల్లో 'డ్రెయిన్లు' (మురుగునీటి కాల్వలు) పొంగి పొరలుతుండటంతో పంట పొలాల్లో నీరు ఇప్పట్లో తగ్గేలా లేదు.

### 155 పశువులు, 1,269 గొర్రెలు, మేకల మృతి

కుండపోత వానలు పాడిని కూడా తీవ్రంగా దెబ్బతీశాయి. 13 జిల్లాల్లో 100 పాడి పశువులు, 33 ఎద్దులు, 22 దూడలు, 1,269 గొర్రెలు, మేకలు, 380 కోళ్లు మరణించాయని పశు సంవర్ధక శాఖ అధికారులు తేల్చారు. నష్టపోయిన కుటుంబాలకు రూ. 30,51 లక్షల పరిహారం చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నిబంధనల మేరకు పాడి పశువుకు రూ. 16,400, ఎద్దుకు రూ. 15,000, దూడకు రూ. 10,000, గొర్రె లేదా మేకకు రూ. 1,650, కోడికి రూ. 37 చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు పశు





సంవర్థక శాఖ డైరెక్టర్ డాక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఒక ఇంట్లో ఎన్ని పాడి పశువులు, ఎద్దులు చనిపోయినా ఒక్క పశువుకే నష్ట పరిహారం ఇస్తామన్నారు. దూడలకైతే గరిష్టంగా రెండింటికీ, గొర్రెలు, మేకలకు నాలుగింటికి, కోళ్లకు పదింటికి మాత్రమే పరిహారం చెల్లిస్తారన్నారు. మందలో 50 గొర్రెలు నీటిలో కొట్టుకు పోతే ప్రభుత్వం మాత్రం నాలుగు గొర్రెలకే పరిహారం చెల్లించడం ఏం న్యాయం అని బాధితులు వాపోతున్నారు. అలాగే కాడెద్లు వరదలో కొట్టుకుపోతే ఒక్క ఎద్దుకే పరిహారం ఇవ్వడంపై బాధితుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**ప్రపంచ బ్యాంకు సాయంతో మరమ్మతులు : రఘువీరా**

భారీవర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో ప్రపంచ బ్యాంకు సాయంతో రోడ్లు, ఇళ్లు తదితర వాటికి మరమ్మత్తులు నిర్వహిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి రఘువీరారెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రెండ్రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టాయని, తక్షణమే పునరావాస, పునరుద్ధరణ పనులు చేపట్టాలని, పంట నష్ట వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకూ అందిన వివరాల మేరకు 16 జిల్లాల్లోని 567 మండలాల్లో, 5,186 గ్రామాలకు నష్టం వాటిల్లిందని అధికారులు మంత్రికి వివరించారు. వరదల కారణంగా 47 మంది మరణించారని, 42 వేలకు పైగా ఇళ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 1,668 పశువులు మృతిచెందగా, 11.37 లక్షల హెక్టార్లలలో పంట నీట మునిగిందని నివేదిక ఇచ్చారు. ◆

**పంట నష్టంపై తాజా అంచనాలివీ.. (ఎకరాల్లో)**

| | |
|---|---|
| నల్లగొండ | 5,42,940 |
| గుంటూరు | 3,61,322 |
| వరంగల్ | 3,60,497 |
| శ్రీకాకుళం | 2,59,625 |
| తూర్పుగోదావరి | 2,54,665 |
| ఖమ్మం | 2,00,200 |
| ప్రకాశం | 1,96,292 |
| కృష్ణా | 1,84,047 |
| పశ్చిమ గోదావరి | 1,18,215 |
| కరీంనగర్ | 91,342 |
| మహబూబ్‌నగర్ | 65,000 |
| విశాఖపట్నం | 53,947 |
| మెదక్ | 40,770 |
| కర్నూలు | 38,137 |
| వైఎస్ఆర్ | 25,502 |
| విజయనగరం | 24,225 |
| రంగారెడ్డి | 24,080 |
| అనంతపురం | 2,125 |
| ఆదిలాబాద్ | 542 |

# సెస్సుని మింగి రైతుల్ని ముంచుతారా?

## మార్కెట్‌యార్డుల బాగు కోసం సాగుదార్లు ఉద్యమించాలి: జేపీ



ఏటా దాదాపు రూ. 600 కోట్లు చొప్పున కొన్ని వేల కోట్ల రూపాయల మార్కెట్ సెస్సుని రైతుల నుంచి వసూలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బుని రైతులకు మార్కెట్ సౌకర్యాల్ని మెరుగుపరిచేందుకు కాకుండా దారిమళ్లించటం వల్లే ఈవేళ వర్షాలకు తెలంగాణ ప్రాంతంలోని పలుమార్కెట్ యార్డులు అధ్వాన్నంగా తయారై పంట ఉత్పత్తులు నీటిపాలై రైతులు అల్లాడుతున్నారని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ గురువారం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

తెలంగాణ ప్రాంతంలో పంటను అమ్ముకునేందుకు మార్కెట్‌యార్డులకి తీసుకొచ్చిన మహిళలు సహా చిన్న రైతులు యార్డులలో సౌకర్యాలు లేక రోజుల తరబడి ఇబ్బందులు ఎదుర్కోవటాన్ని రైతు చైతన్య యాత్రలలో తాను స్వయంగా చూశానన్నారు.

మార్కెట్ సెస్సు ఉన్నది రైతులకు మంచి రేటు వచ్చేలా మార్కెటింగ్ సదుపాయాల్ని కల్పించటానికి మాత్రమేనని, ఖజానాలో కలుపుకోవటానికి అదేమీ పన్ను డబ్బు కాదని జేపీ స్పష్టంచేశారు. మార్కెట్ కమిటీల్ని రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి రైతులకు ప్రమేయం లేకుండా చేయటంతో ప్రభుత్వం, అధికారుల ఆటలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయన్నారు. మార్కెట్‌యార్డులలో ప్రహరీగోడలు, మరుగుదొడ్లు, వ్యవసాయోత్పత్తులకు ఆచ్ఛాదనలు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు, తూనిక యంత్రాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

భారీ వర్షాల వల్ల సీమాంధ్రలోని వివిధ జిల్లాలలో పత్తి పంటకు సరైన స్టోరేజీ సదుపాయం లేక తడిసిపోవటం వల్ల అసలే అంతంతమాత్రంగా క్వింటాలు రూ. 4,000 – 5,000 ఉన్న ధర రూ. 2,500 – 3,000కి పడిపోయిందని జేపీ అన్నారు. ప్రకృతి ఆగ్రహిస్తే ఆదుకోవాల్సిన ప్రభుత్వమే రైతుల్ని ముంచేలా వ్యవహరించటం దుర్మార్గమని, పత్తికి స్టోరేజీ సదుపాయాల్ని, రేటు లేకపోయినా మిర్చి, పసుపు వంటి ఇతర పంటల్ని తెగనమ్ముకోవాల్సిన అవసరం లేకుండా శీతల గిడ్డంగుల్ని ఏర్పాటు చేసి రైతులకు ప్లెడ్జి రుణాల్ని అందించేందుకు వెంటనే ఏర్పాట్లు ప్రారంభించాలన్నారు.

రైతులకు మంచి రేటు లభించేలా మార్కెట్ యార్డులలో అన్ని సదుపాయాల్ని కల్పించేందుకు మార్కెట్ సెస్సు ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రైతులు ఉద్యమాలను ప్రారంభించాలని, ఇందుకు లోక్‌సత్తా పార్టీ అన్ని రకాలుగా తన సహాయసహకారాలను అందిస్తుందని జయప్రకాష్ నారాయణ్ పిలుపునిచ్చారు.

### అన్ని పంటల రైతులూ నష్టపోయారు, ఆదుకునేందుకు వేగంగా చర్యలు చేపట్టండి

ముంపునకు గురై రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని పంటల రైతులూ నష్టపోయారని, వీరిని ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టాలని లోక్‌సత్తా పార్టీ రైతువిభాగం నేత పి. భాస్కరరావు కోరారు. నీలం తుపాను సాయం రైతులకు ఇంకా అందలేదని, అటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూడాలన్నారు. రైతులు ఏటా పంటలు నష్టపోకుండా మురుగునీటి వ్యవస్థను ఆధునీకరించే చర్యల్ని సమగ్రంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ◆




# 13వ ఆర్థికసంఘం నిధులు తక్షణం విడుదల చేయాలి

## స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య సమావేశం డిమాండ్

రాష్ట్రంలోని పంచాయతీలకు ఎన్నికలు జరగక ముందు నిలుపు చేసిన 13వ ఆర్థిక సంఘం నిధుల్ని తక్షణం విడుదల చేయాలని స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య డిమాండ్ చేసింది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు వెంటనే నిధుల్ని, విధుల్ని బదిలీ చేయాలని, గ్రామాలలో జరిగే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పంచాయతీల ద్వారానే అమలు జరిపించాలని కోరింది. స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించే విధంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని, గ్రామ పంచాయతీ కార్యాలయం పేర్లని స్థానిక ప్రభుత్వ కార్యాలయాలుగా ప్రభుత్వం మార్చకపోతే ఆ పని తామే చేపడతామని హెచ్చరించింది.

**పంచాయతీల ఎన్నికలు పూర్తయినందున స్థానిక ప్రభుత్వాల మెరుగైన పనితీరుకు చేపట్టాల్సిన చర్యలు, కార్యాచరణపై స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య హైదరాబాద్ ఫ్యాప్సీ హాల్‌లో సమావేశమైంది. సమావేశంలో సమాఖ్య వ్యవస్థాపకుడు, లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్, కన్వీనర్ సోలిపేట రామచంద్రారెడ్డి, సమాఖ్య సభ్యుడు, వరంగల్ మాజీ మేయర్ డా॥ టి. రాజేశ్వరరావు, 'ఏకలవ్య' వేణుగోపాల రెడ్డి, సత్యాన్వేషణ మండలి సారథి పుట్టా సురేందర్ బాబు, జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకుడు డా॥ బ్రహ్మారెడ్డి, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.వి.ఎస్ వర్మ, బండారు రామ్మోహనరావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.**

**సమావేశం వివరాలను, తీర్మానాలను సమాఖ్య కన్వీనర్ సోలిపేట రామచంద్రారెడ్డి బుధవారం మీడియాకు విడుదల చేశారు.**

**సమావేశానికి జయప్రకాష్ నారాయణ్ దిశానిర్దేశం చేస్తూ...** ప్రజలు నివసించే చోట మెరుగైన వసతుల్ని అందించటం, అందుకు తగిన నిధుల్ని సాధించటం, అవినీతిరహిత సుపరిపాలనను అందించటం లక్ష్యంగా స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య తన కార్యకలాపాలను నిర్వహిస్తోందని, పార్టీలకతీతంగా అందరూ కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, ఇటీవల ఎన్నికలు పూర్తయ్యాక

పంచాయతీలలో నెలకొన్న పరిస్థితులపై, అధికారాన్ని గ్రామస్థాయి వరకూ వికేంద్రీకరించటానికి ఇప్పుడున్న పరిస్థితులలో చేపట్టాల్సిన చర్యలపై సమావేశం లోతుగా చర్చించి ఈ కింది తీర్మానాలను, కార్యాచరణను ఖరారు చేసింది...

1. స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించే విధంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగటం. గ్రామ పంచాయతీ కార్యాలయం పేర్లు స్థానిక ప్రభుత్వ కార్యాలయాలుగా ప్రభుత్వం మార్చకపోతే ఆ పని సమాఖ్యే చేపట్టటం
2. పంచాయతీ ఎన్నికలు జరగక ముందు నిలుపుదల చేసిన 13వ ఆర్థిక సంఘం నిధుల్ని ప్రస్తుతం ఎన్నికలు జరిగినందున తక్షణం విడుదల చేయాలని డిమాండ్
3. గ్రామంలో ఉన్న అన్ని రంగాల ప్రభుత్వ సిబ్బంది పంచాయతీల పర్యవేక్షణ, సమన్వయంలోకి తీసుకురావాలి. అందుకు తగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలి
4. గ్రామంలో జరిగే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పంచాయతీల ద్వారానే అమలు జరపాలి
5. 14వ ఆర్థికసంఘం పంచాయతీల అవసరాలను దృష్టిలో పెట్టకుని రాష్ట్రానికి కేటాయించే మొత్తంలో పంచాయతీలకు, మునిసిపాలిటీలకు నేరుగా విడుదల చేసే నిధుల నిష్పత్తిని పెంచాలి.
6. జాతీయస్థాయిలో 73, 74 రాజ్యాంగ సవరణల అమలు, 14వ ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపు మీద కేంద్ర ప్రభుత్వ శాఖలను కలిసి విజ్ఞాపనలివ్వటం, ఒత్తిడి కొనసాగించటం.
7. జిల్లాలలో సాధికారత సమాఖ్య బృందాలను ఏర్పాటు చేయటం.

**సర్పంచ్ ప్రతినిధులతో ముఖాముఖి**

ఆ తర్వాత, సమావేశానికి హాజరైన సర్పంచ్ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. జిల్లా పంచాయతీ మాజీ అధికారులు దేవేందర్ రావు, హనుమంత రెడ్డి, ఎం.పి.డివో శివమూర్తి సర్పంచ్‌ల సందేహాలకు సమాధానమిచ్చారు.

ఈ సమావేశంలో డా॥ పి. కోదండరామారావు, ఏటుకూరి క్రిష్ణమూర్తిరాజు, బి. రామక్రిష్ణం రాజు, టంగుటూరి శ్రీరామ్, డా॥ పి. సుధాకర్, లక్ష్మీనారాయణ, యన్.సరోజాదేవి, కె.బి.ఆర్. ప్రసాద్, జంపా కృష్ణ కిశోర్, మచినేని శ్రీనివాసరావు, పావులూరి ముఖర్జీ, పద్మభూపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సాధికారత సమాఖ్య సమావేశంలో ప్రతినిధులుగా పాల్గొన్న సర్పంచ్‌లు – బొల్లం రవి (సముద్రాల), తుమ్మ వెంకట లక్ష్మి (మాట్లాం), గంగుల కళావతి (ఇప్పలపల్లి), బొగినేని అప్పారావు (గొల్లపల్లి–నూజివీడు), కటూరి సాంబశివరావు (మోరంపూడి), కె.సీతారాములు (ఇందుకూరుపేట), సిద్దిరెడ్డి సూర్యనారాయణ (తెగాడ), బత్తుల వీరారెడ్డి (కమలాపురం), నంద అనిల్ (దివాలాపూర్). ◆



# పాఠకుల అభిరుచి మేరకు గ్రంథాలయాల్లో పుస్తకాలు

- **ప్రాథమిక పాఠశాలల్లో బుక్ డిపాజిట్ కేంద్రాలు**

రాష్ట్ర గ్రంథాలయాల చరిత్రలో ఒక వినూత్న అధ్యాయానికి ప్రాథమిక విద్యాశాఖ తెరతీసింది. నాలుగు గోడల మధ్య, నలుగురు నిర్ణయించే పుస్తకాలనే కాకుండా.. పాఠకులు కోరిన పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచే పథకానికి శ్రీకారం చుడుతోంది. అలాగే ప్రాథమిక పాఠశాలల్లో 'బుక్ డిపాజిట్ సెంటర్స్'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పాఠ్య పుస్తకాలతోపాటు బాల సాహిత్యం వంటి పుస్తకాలను చిన్నారులకు అందుబాటులో ఉంచి చదివింపజేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రాథమిక విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరిస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారిణి పూనం మాలకొండయ్య తన పరిధిలోని గ్రంథాలయాల శాఖ, వయోజన విద్యాశాఖ, ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ, ఇతర విభాగాలను సమన్వయం చేస్తూ.. ఈ సంస్కరణలు తీసుకురాబోతున్నారు. ఆ వివరాలు...



- ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గ్రంథాలయాల్లో ప్రత్యేక కమిటీ ఎంపికచేసిన పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉంటున్నాయి. పాఠకుల అభిరుచులు, అవసరాలకు అనుగుణంగా పుస్తకాలు ఉంటున్నాయా? లేదా అన్న దానిపై నిశిత పరిశీలన మాత్రం జరగడం లేదు. ఈ పరిస్థితుల్లో పాఠకుల డిమాండ్ మేరకు పుస్తకాలను గ్రంథాలయాల్లో సమకూర్చేందుకు ఆన్‌లైన్ ద్వారా వివరాలను కోరాలని నిర్ణయించాం. ఇందుకు అనుగుణంగా వెబ్‌సైట్‌ను తీర్చిదిద్దుతున్నాం. దీనిద్వారా పాఠకులు ఏయే పుస్తకాలు అవసరమో చెబితే.. స్వల్ప వ్యవధిలోనే వాటిని గ్రంథాలయాల్లో ఉంచే ఏర్పాట్లు చేస్తాం. జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టి దశలవారీగా దిగువ స్థాయి వరకు అమలు చేస్తాం.
- జిల్లా కేంద్ర గ్రంథాలయాల్లోని పుస్తకాలకు కొదవలేదు. కొన్నిచోట్ల ఆరు లక్షల వరకు పుస్తకాలు ఉన్నాయి. వీటిని డిజిటలైజేషన్ చేసే పనులు చురుగ్గా సాగుతున్నాయి. 18 జిల్లాల పుస్తకాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తికావచ్చింది. ఈ వివరాలను ప్రత్యేక పోర్టర్ ద్వారా పాఠకులకు అందుబాటులోకి తెస్తాం. దీనివల్ల పాఠకులు ఆయా గ్రంథాలయాల్లో ఏయే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకొని ముందుగా బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ బుకింగ్ అనుసరించి సంబంధిత పాఠకులకు గ్రంథాలయాల సిబ్బంది పుస్తకాలు అందుబాటులో ఉంచుతారు.
- వంద మంది విద్యార్థుల కంటే ఎక్కువగా ఉన్న 6752 ప్రాథమిక పాఠశాలల్లో బుక్ డిపాజిట్ సెంటర్స్ (బీడీసీ)ను ఏర్పాటు చేయబోతున్నారు. వీటి పరిసరాల్లో ఉన్న శాఖా గ్రంథాలయాల్లో బాలసాహిత్యం, అందుకు సంబంధించిన పుస్తకాలను పాఠశాలలకు తీసుకువస్తారు. వీటిని నిర్ణీత సమయంలో ఉపాధ్యాయులు పిల్లలతో చదివిస్తారు. వారు నేర్చుకున్న దానిని అందరికీ తెలిసే అవకాశాన్నీ కల్పిస్తారు. ప్రతి 15 రోజులకొకసారి ఓ వ్యక్తి శాఖ గ్రంథాలయాల నుంచి పుస్తకాలను పాఠశాలలకు తీసుకువచ్చి, తీసుకువెళ్తాడు. ఈ పనికి నియమించే స్థానిక వ్యక్తికి గౌరవ వేతనం కింద రూ. 1000 వరకు అందజేస్తాం. ప్రాథమిక విద్యాశాఖ మంత్రి శైలజానాథ్ ఈ పథకాన్ని బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నాం. పుస్తకాల కొనుగోళ్ల

కోసం పశ్చిమబెంగాల్‌లోని రాజారాం మోహన్‌రాయ్ ఫౌండేషన్ నిధులు పొందేందుకు ప్రయత్నిస్తున్నాం.

- రాష్ట్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 65 వేల వరకు ఉన్నాయి. వీటని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ నెలలో రెండుసార్లు సంబంధిత పాఠశాలలను సందర్శిస్తుంటారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ప్రార్థన గీతం మొదలు మధ్యాహ్న భోజన పథకం అమలుతీరు వరకు గమనించిన అన్ని అంశాలను ప్రాథమిక విద్యాశాఖ కేంద్ర కార్యాలయ వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి వుంటుంది. ఇందుకోసం 22 అంశాలతో ప్రత్యేక నమూనా సిద్ధం చేశాం. దీనిపై స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడూ సంతకం చేయాలి. ఈ వివరాలు ఆయా పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడతాయి.
- నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే 'సాక్షర భారత్' కార్యక్రమం 19 జిల్లాల్లో అమలులో వుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం... 470 మండలాల్లో మహిళల అక్షరాస్యత శాతం 50 కంటే తక్కువగా ఉంది. ఈ మండలాల్లోని మహిళల అక్షరాస్యతను పెంపొందింపజేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటివరకు ఉచితంగా అక్షరాస్యత బోధన కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొంటున్నారు. ఇలా కాకుండా ఈ 470 మండలాల్లోని 9503 గ్రామ పంచాయతీల్లో.. ప్రతి పంచాయతీకి ఇద్దరు వాలంటీర్లను నియమించి వారికి రూ. 1000 గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదించాం. ఒక్కొక్క వాలంటీరు 30 మంది నిరక్షరాస్యులను నమోదు చేసుకొని వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి. ఆరు నెలలపాటు ఈ కార్యక్రమం జరుగుతుంది.
- వయోజన విద్యా కేంద్రాల ద్వారా కొత్తగా అక్షరాస్యులైన స్త్రీ, పురుషులను ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూలు సొసైటీ వారితో అనుసంధానం చేసి... 3వ తరగతి తత్సమాన పరీక్షకు సిద్ధం చేస్తాం. ఇలా 5, 8 తరగతుల వరకు వారు చదువుకునే అవకాశం ఉంటుంది. అక్షరాస్యుల ఆసక్తిని బట్టి ఓపెన్ స్కూలు ద్వారా పది, ఇంటర్ వరకు చదివే వెసులుబాటు కల్పిస్తాం. ◆

# పారఖ్‌పై కేసును సీబీఐ వెనక్కితీసుకోవాలి : జేపీ

అవినీతికి పాల్పడ్డవారిపై వేగంగా విచారణ చేపట్టి దోషులు ఎంతటివారైనా కఠినశిక్షలు విధించాలని, ఆస్తుల్ని జప్తుచేయాలని, ఇందులో భాగంగా దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఏసీబీలకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలని లోక్‌సత్తా పార్టీ తొలినుంచీ పోరాడుతోందని, పరిపాలనా సంస్కరణలో సంఘంలో సభ్యునిగా ఇందుకోసం తాను ప్రామాణిక ఏర్పాట్లను కూడా నివేదికలో పొందుపరిచానని, అయితే ఈవేళ మన రాష్ట్రానికి చెందిన మచ్చలేని మాజీ ఐఏఎస్ అధికారి పి.సి. పారఖ్‌పై బొగ్గు కుంభకోణం కేసులో సీబీఐ కుట్ర కేసు నమోదు చేసి తనలాంటి వారి వాదనల్ని నీరుగార్చేలా వ్యవహరించిందని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పారఖ్‌పై కేసు నమోదు ద్వారా తన ఉనికికే చేటు తెచ్చుకునేలా, నేరపరిశోధనపై ప్రజల విశ్వాసాన్ని మరింత దెబ్బతీసేలా సీబీఐ మూర్ఖంగా వ్యహరించిందని, పిచ్చివాడిచేతిలో రాయిలాగా తన అధికారాన్ని ఉపయోగించిందని, తక్షణం ఆ కేసును వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో - 1) తక్షణం సీబీఐని నియంత్రించే అధికారం ఉన్న సీవీసీ (కేంద్ర విజిలెన్స్ కమిషన్) జోక్యం చేసుకుని వెంటనే పారఖ్‌పై తప్పుడు కేసు విషయంలో తగు చర్యలు తీసుకోవాలి. 2) గనుల కేటాయింపుని పూర్తిగా పోటీ బిడ్డింగ్ ద్వారా మాత్రమే చేయాలి. 3) ఇప్పటికే కేటాయింపులు జరిగి, అవినీతి లేని గనుల నుంచి వెంటనే బొగ్గు వెలికితీతను ప్రారంభించాలి అని జేపీ డిమాండ్ చేశారు.

సీబీఐకి సహా ఏ వ్యవస్థకైనా స్వతంత్ర ప్రతిపత్తి అంటే విశృంఖలమైనది కాదని, జవాబుదారీతనంతో కూడినదేనని, నిజాయతీపరుడైన పారఖ్‌పై తప్పుడు కేసు విషయంలో జోక్యం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఈ చర్యకు పాల్పడిన సీబీఐ అధికారులను శిక్షించాలని కోరుతూ సీవీసీకి లేఖ రాస్తానని జయప్రకాష్ నారాయణ్ తెలిపారు. ◆

# చిన్న బడుల్లో చిన్నారులెక్కడ?

- ఒకటో తరగతిలో చేరే విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతోంది
- 2001-12 మధ్య గణనీయంగా తగ్గిన చేరికలు

ఒకటి నుంచి ఐదో తరగతి మధ్య చదివే విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గిపోతోంది. ఆరు నుంచి పదో తరగతి మధ్య చదివే విద్యార్థుల సంఖ్య మాత్రం నిలకడగా కొనసాగుతోంది. కుటుంబ నియంత్రణ కారణంగా సంతానోత్పత్తి తగ్గుముఖం పడుతోంది. దీనివల్ల కాలక్రమలో ప్రాథమిక విద్యను అభ్యసించే వారి సంఖ్య మరింత తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకటో తరగతిలో చేరే విద్యార్థులు తగ్గుతున్నారన్న విషయం విద్యాశాఖ అధ్యయనం ద్వారా వెలుగు చూసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల వివరాల్ని విద్యాశాఖ సేకరించింది.




2001-2002 నుంచి 2012-2013 విద్యా సంవత్సరం వరకు ఒకటి నుంచి పదో తరగతిలో చదువుతున్న విద్యార్థుల వివరాలను తరగతుల వారీగా పరిశీలించినప్పుడు.. ప్రాథమిక విద్యను అభ్యసించే వారు ఉన్నత పాఠశాలల్లో అడుగుపెట్టే నాటికి వీటిల్లో కొన్ని అదృశ్యమయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రాథమిక విద్యను అభ్యసించే వారి సంఖ్య తక్కువగా ఉండడమే దీనికి కారణం.

ఒకటో తరగతిలో చదివే వారు గత 12 సంవత్సరాల నుంచి తగ్గుముఖం పడుతుండడం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలపై అవగాహన పెరగడం, పిల్లలు ఎక్కువగా ఉంటే తలెత్తే ఆర్థికపరమైన సమస్యలపై చైతన్యం రావడం వల్ల తల్లిదండ్రులు ఒకరిద్దరు పిల్లలకు పరిమితం అవుతున్నారు. దీని ప్రభావమే ప్రాథమిక విద్యను అభ్యసించే వారిపై కనిపిస్తోందని సంబంధిత వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రాథమిక విద్యలో విద్యార్థుల తగ్గుదల ప్రభుత్వ పాఠశాలల్లో అధికంగా కనిపిస్తోంది. విద్యాశాఖ అధ్యయనంలో ప్రతి విద్యార్థిని పరిగణనలోనికి తీసుకుంటోంది. పిల్లలకు ఐదారేళ్లు రాగానే తప్పనిసరిగా ప్రభుత్వ లేదా ప్రయివేట్ పాఠశాలల్లో తల్లిదండ్రులు చేర్పిస్తున్నారు. ఐదో తరగతి వచ్చిన అనంతరం విద్యార్థులు పాఠశాలలకు దూరం కావడం కనిపిస్తోంది. ◆

**సంవత్సరాల వారీగా ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల వివరాలు...**

| సంవత్సరం | ఒకటో తరగతి | రెండు | మూడు | నాలుగు | ఐదు | ఆరు | ఏడు | ఎనిమిది | తొమ్మిది | పది |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 2001-02 | 19,53,028 | 19,19,690 | 16,85,989 | 15,71,567 | 14,95,414 | 12,20,297 | 10,40,598 | 8,29,056 | 7,12,799 | 6,42,807 |
| 2005-06 | 15,31,554 | 14,12,387 | 14,23,787 | 14,54,154 | 14,70,040 | 13,79,616 | 12,63,689 | 10,87,713 | 9,99,584 | 9,03,865 |
| 2010-11 | 15,56,667 | 14,46,327 | 13,89,467 | 13,59,285 | 13,73,174 | 13,06,028 | 12,19,604 | 11,17,928 | 10,88,346 | 10,50,576 |
| 2011-12 | 15,23,639 | 14,41,590 | 14,20,041 | 13,48,592 | 13,50,705 | 13,14,136 | 12,92,277 | 11,28,255 | 10,87,916 | 10,51,061 |
| 2012-13 | 14,85,806 | 13,99,589 | 14,03,787 | 13,64,329 | 13,29,551 | 12,99,098 | 12,93,606 | 11,99,456 | 10,83,033 | 10,35,312 |

# హైదరాబాద్‌లో అభయపై అత్యాచారం

## 'సురక్షిత హైదరాబాద్' కోసం లోక్‌సత్తా ఉద్యమం

నగరంలో 'అభయ'పై అత్యాచారం జరిగిన నేపథ్యంలో లోక్‌సత్తా పార్టీ "సురక్షిత హైదరాబాద్" ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. 'సురక్షిత హైదరాబాద్' ఉద్యమంలో తొలి అడుగుగా, నగరంలో నేరాలను అరికట్టటానికి కావలసిన 3000 సీసీ కెమేరాలను ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా డిమాండ్ చేస్తోందని పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దోసపాటి రాము తెలిపారు. ఈ లక్ష్యసాధన కోసం ఇప్పటికే ప్రారంభించిన కార్యక్రమాలను ముమ్మరం చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతామన్నారు.

తర్వాతి దశలో కమ్యూనిటీ పోలీసింగ్, స్థానిక న్యాయాలయాల ఏర్పాటు, నేరపరిశోధనలో రాజకీయ జోక్యం లేకుండా చేయటం, పోలీసు శిక్షణ ఆధునీకరణ సహా వివిధ పోలీసు సంస్కరణల అమలు తదితర అంశాల సాధన కోసం పార్టీ పోరాడుతుందని రాము తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యాన్ని కూడా ఆహ్వానిస్తున్నామన్నారు. సురక్షిత హైదరాబాద్ కోసం లోక్‌సత్తా చేస్తున్న ఉద్యమంలో పాల్గనేందుకు 1800 4193007 నెంబర్‌కి ఒక్క మిస్‌డ్ కాల్ ఇచ్చి నేను సైతం అని ప్రజలు ముందుకురావాలని దోసపాటి రాము విజ్ఞప్తి చేశారు.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరుతూ లోక్‌సత్తా



గ్రేటర్ అధ్యక్షులు దోసపాటి రాము ఆధ్వర్యంలో ప్రతినిధులు గోర్తి శ్రీనివాస్, గజానని, భవానీ, శివరామకృష్ణ, పవన్‌కుమార్ తదితరులు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్‌కు వినతిపత్రాన్ని అందించారు.

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల ఘటన జరిగి ఎందరో అమాయకులు తమ ప్రాణాలను కోల్పోయాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీ కెమెరాల ఏర్పాటు విషయంలో స్పందించకపోవడంపై లోక్‌సత్తా తన నిరసనను తెలియజేసింది. ఈ విషయమై ముఖ్యమంత్రితో పాటు నగర శాసనసభ్యులను ఇప్పటికే కలిసి వారి మద్దతును కోరినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు 'మిస్‌కాల్' ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు లోక్‌సత్తా గ్రేటర్ అధ్యక్షులు దోసపాటి రాము తెలిపారు.



# రాష్ట్ర రాజధానిలో అతీగతీలేని సీసీ కెమెరాలు

- ఆచరణకు నోచుకోని సీఎం హామీ
- కేంద్రం నిధుల కోసం ఎదురు చూపు

**"దిల్‌సుఖ్‌నగర్‌లో విధ్వంసం సృష్టించిన ముష్కరుల ఛాయా చిత్రాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. అందుకే నేర నియంత్రణ కోసం, భద్రత అవసరాల కోసం 3500 కెమెరాలను వీలైనంత వేగంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నాం. ఇందుకోసం రూ. 400 కోట్లు ఖర్చు చేస్తున్నాం." - ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యలివి.**

దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల ఘటన జరిగి ఎనిమిది నెలలు పూర్తవుతున్నా.. హైదరాబాద్‌లో ఒక్కటంటే ఒక్క సీసీ కెమెరా కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. వీటి ఏర్పాటుకు అవసరమైన రూ. 400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేకపోవడంతో.. కేంద్రానికి లేఖ రాసి చేతులు దులుపుకొంది. కేంద్రం ఎప్పుడు స్పందిస్తుంది? సీసీ కెమెరాలు ఎప్పుడు వస్తాయన్నది ప్రభుత్వానికే తెలియాలి. ఆ విధ్వంసం అనంతరం నగరంలో పలు సంఘటనలు జరిగాయి. అత్యాచారాలు, దొంగతనాలు పెచ్చుమీరాయి. నేరస్థులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలదే నేడు కీలకపాత్ర అన్నది ఒప్పుకోవాల్సిన నిజం. ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగిన అభయ అత్యాచారం కేసులోనూ నిందితులను పట్టించింది ఓ ప్రైవేటు పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరానే.



### నిధుల్లేవని దాటవేత

ఇంత ప్రాధాన్యమైన సీసీ కెమెరాలను నిధుల్లేవన్న కారణంతో ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అసలు హైదరాబాద్ నగరంలో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పదేళ్ల క్రితమే నిర్ణయించారు. వీటికి నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం ముందు నుంచి అయిష్టత ప్రదర్శిస్తోంది. ఎట్టకేలకు ట్రాఫిక్ అవసరాల పేరుతో ప్రతి కూడలికో కెమెరాను ఏర్పాటు చేశారు. పోలీసులు ఐదేళ్ల నుంచి ఒకటీ, అరా సమకూర్చుకుంటున్నారు. ఇప్పటికీ మొత్తం ఇలా 245 వరకూ కెమెరాలను బిగించారు. గత ఏడాది జీవ వైవిధ్య సదస్సు సందర్భంగా 190 దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నందున భద్రత ఏర్పాట్ల దృష్ట్యా 3వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలంటూ పోలీస్ శాఖ ప్రతిపాదనలు పంపింది. రూ. 200 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేస్తే.. భవిష్యత్ అవసరాలకూ పనికొస్తాయని డీజీపీకి నివేదించారు. అయితే అంత వ్యయాన్ని ఇవ్వలేక.. సదస్సు సమయంలో తాత్కాలిక కెమెరాలతోనే సరిపెట్టారు. ఆ తర్వాత దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల తర్వాత ఒక్క ఉదుటున కళ్లు తెరిచిన ప్రభుత్వం.. వేల సంఖ్యలో కెమెరాలను ఏర్పాటు చేస్తామని ఘనంగా ప్రకటించింది. నిధుల లేమితో కేంద్రానికి నివేదించింది.

### ఇప్పుడున్నవి పగలే పనిచేస్తాయ్

ట్రాఫిక్ అవసరాలు, నేర నియంత్రణకు పనికొస్తున్న ప్రస్తుత సీసీ కెమెరాలు పగలు మాత్రమే పనిచేస్తాయి. రాత్రుళ్లు పనిచేసినా వెలుతురుంటేనే దృశ్యాలను నిక్షిప్తం చేసుకుంటాయి. ఇన్‌ఫ్రారెడ్ పరిజ్ఞానంతో పనిచేసే కెమెరాలను ఏర్పాటు చేయాలని అనుకున్నా.. నిదుల్లేకపోవడంతో ఆ ప్రతిపాదనలు అటకెక్కాయి. జంట పోలీస్ కమీషనరేట్లలో 345 కెమెరాలు మాత్రమే ఉన్నాయి. ఇందులో 20 శాతం కెమెరాలకు

నిత్యం మరమ్మత్తులే! జనసమ్మర్థం ఉన్న ప్రాంతాల్లో స్థానిక వ్యాపార, వాణిజ్య సముదాయాల యజమానులను సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా హెచ్చరించి వారితో పెట్టించారు. సైబరాబాద్ పరిధిలో సీసీ కెమెరాలు ఏ మాత్రం సరిపోవడం లేదు. కనీసం 2 వేల కెమెరాలు కావాల్సి ఉండగా అందులో పది శాతం కూడా లేవు. మాదాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు ప్రధాన రోడ్లలో ఏర్పాటు చేసిన కెమెరాలు పనిచేయడం లేదని స్వయంగా సైబరాబాద్ కమీషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. అభయ అత్యాచార ఘటనలో నిందితులు హైటెక్‌సిటీ రోడ్లపై కారులో పలుమార్లు తిరిగినా ఒక్క కెమెరాలో కూడా దృశ్యాలు నిక్షిప్తం కాలేదు.

**విదేశాల్లో ఇలా...**

- అంతర్జాతీయ నగరాల్లో రెండు, మూడు దశాబ్దాల నుంచే సీసీ కెమెరాలను అక్కడి ప్రభుత్వ యంత్రాంగాలు ఏర్పాటు చేస్తున్నాయి. జనసంచారం ఎక్కువగా ఉండే బస్‌స్టాండ్లు, రైల్వేస్టేషన్లు, వాణిజ్య సముదాయాల వద్ద 24×7 పనిచేసే సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.
- లండన్ నగరంలో ఏకంగా 4.5 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇంటి నుంచి బయటకు వచ్చిన ప్రతి ఉద్యోగి తాను పనిచేసే కార్యాలయం లేదా సంస్థకు వెళ్లి, తిరిగి ఇంటికి వచ్చేలోపు 250 సార్లు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమవుతారు.
- అమెరికాలోని బోస్టన్ నగరంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన మారథాన్ పోటీల్లో దుండగులు కాల్పులు జరిపారు. సీసీ కెమెరాల ఆధారంగా 24 గంటల్లోనే నిందితులను అక్కడి పోలీసులు గుర్తించారు. ◆

# భారత్‌లో వ్యాపారం కష్టమే!

- **ప్రపంచ దేశాల జాబితాలో ఇండియాకు 134వ స్థానం**
- **ప్రపంచ బ్యాంకు - ఐఎఫ్‌సీ నివేదికలో వెల్లడి**

భారత్‌లో వ్యాపారం చేయడం నానాటికీ కష్టంగా మారుతున్నట్లుంది. ప్రపంచ బ్యాంకు, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ)లు విడుదల చేసిన 'డూయింగ్ బిజినెస్ 2014 : అండర్ స్టాండింగ్ రెగ్యులేషన్స్ ఫర్ స్మాల్ అండ్ మీడియం సైజ్ ఎంటర్‌ప్రైజెస్' వార్షిక నివేదికలో పొందుపరిచిన ఒక జాబితాలో ఇండియా 134వ స్థానంలో ఉండడమే దీనికి ఒక నిదర్శనం. భారత్‌కు ఇరుగుపొరుగు దేశాలైన చైనా, నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు ఈ జాబితాలో మరింత మెరుగైన స్థానాలను దక్కించుకోగా, సింగపూర్ జాబితాలో అగ్రస్థానాన నిలిచింది. భారత్‌లో ఆర్థిక స్థితిగతులు పెద్ద పురోగతి లేకుండా ఉండడం, దీనికి తోడు నియంత్రణ సంబంధమైన విధివిధానాల పట్ల దేశ పారిశ్రామిక రంగ ప్రముఖులతో పాటు అంతర్జాతీయ మదుపరులు కూడా విమర్శలు చేస్తున్న తరుణంలో ఈ నివేదిక రావడం గమనార్హం. నివేదికలో 184 దేశాలకు ర్యాంకులు ఇచ్చారు. చైనా 96వ స్థానంలో, నేపాల్ 105, పాకిస్తాన్ 110, బంగ్లాదేశ్ 130వ ర్యాంకులను సంపాదించాయి. బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికాల కూటమి) దేశాలను చూసినా.. భారత్ మిగిలిన దేశాలన్నింటి కన్నా ఆఖరు స్థానంలో ఉంది. గత సంవత్సర కాలంలో దాదాపు 114 ఇతర దేశాలు తమ వ్యాపార సంబంధ నిబంధనలను శరవేగంగా మెరుగుపర్చుకోగా, మరో వైపు భారత్ కిందటి సంవత్సరం 131వ స్థానంలో ఉన్నది కాస్తా తాజాగా 134వ స్థానానికి జారింది. భారత్‌లో సులువుగా వ్యాపారం చేసుకొనేలా తగిన ఉత్తమ పద్ధతులను సూచించాలంటూ నిరుడు కేంద్ర ప్రభుత్వం నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసింది. సెబీ పూర్వ సారథి ఎమ్.దామోదరన్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ బృందం కిందటి నెలే నివేదికను సమర్పించింది. నియంత్రణ, పాలన సంబంధమైన నియమావళిలో భారీ ఎత్తున ప్రక్షాళన చర్యలు అవసరమని ఈ బృందం సిఫారసు చేయడం విశేషం. ◆

# వ్యాపారానికి బెంగుళూరే అత్యుత్తమం

## గ్లోబల్ ఇనీషియేటివ్ సంస్థ సర్వేలో 21 నగరాలు

**21** వ్యాపార పట్టణాలపై జరిపిన సర్వేలో బెంగుళూరు ప్రథమ స్థానంలో నిలిచింది. చెన్నై రెండో స్థానాన్ని పొందగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హైదరాబాద్ 12వ స్థానంలోనూ, విశాఖపట్టణం 21వ స్థానంలోనూ వున్నాయి. గ్లోబల్ ఇనీషియేటివ్ ఫర్ రీస్ట్రక్చరింగ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ మెనేజ్‌మెంట్ అండ్ ప్రాపర్టీ కన్సల్‌టెంట్ (GIREM) సంస్థ నిర్వహించిన సర్వేలో వివిధ పట్టణాలకు ర్యాంకులు ఇచ్చింది. అహ్మదాబాద్ 8వ ర్యాంకుతో, ఇండోర్, భువనేశ్వర్, కోయంబత్తూర్‌ల కంటే వెనకబడి వుంది.

భారతదేశంలో ద్రవ్య, పారిశ్రామిక కేంద్రాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న గూర్గాం కేవలం 19వ ర్యాంకుతో సరిపెట్టుకుంది. ఈ నగరం విద్యుత్, రక్షణ, పర్యావరణం, పాఠశాలలు, కాలేజీలు, వైద్య సదుపాయాలు, వాతావరణ పరిస్థితుల అననుకూలతల వల్ల దాని ర్యాంకు బాగా పడిపోయింది.

జి.ఐ.ఆర్.ఇ.యం. ఒక స్వచ్ఛంద సంస్థగా నగరీకరణ భవిష్యత్ పట్టణాలపై ప్రమాణికమైన సర్వేలు నిర్వహిస్తున్నది. వ్యాపారానికి అత్యంత అనువైన నగరాలను గుర్తించడానికి మానవ వనరుల లభ్యత, విద్యుత్తు, నీరు, రవాణా, గృహవసతి, వైద్య సౌకర్యాలు, వాతావరణం, ఆఫీసు వసతి లభ్యత, నగర సాంస్కృతిక స్థితి, వగైరాలను ఆధారం చేసుకుని ర్యాంకులను నిర్ధారిస్తున్నది. ఇవి నగరాల వృద్ధికి కీలకమైన పర్యావరణ, సామాజిక, ఆర్థిక అంశాలుగా వుంటాయి.

దేశంలో వ్యాపార ఆకర్షణ కేంద్రాలుగా ప్రఖ్యాతి పొందిన బెంగుళూరు, ముంబాయి, చెన్నై, పూనాలు ఈ అంశాలలో అగ్ర స్థానాలలో వుండగా మొదటి 10 స్థానాల కోసం ఇండోర్, భువనేశ్వర్, కొచ్చి, కోయంబత్తూర్, నాగపూర్‌లు పోటీ పడడం ప్రత్యేకంగా పేర్కొనవలసి వుంది.

అయితే ఈ ప్రధాన నగరాలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి



పరచనందున కొన్ని దశాబ్దాలుగా వీటి మీద ఉద్యోగార్థుల ఒత్తిడి విపరీతంగా వుంటున్నదని నగరజీవనం అస్తవ్యస్తం అవుతున్నదని పేర్కొంది. ఇప్పటికే పూర్ణ స్థితికి చేరుకున్న ఈ పట్టణాల మీద ఒత్తిడి తగ్గించడానికి ప్రత్యేక పారిశ్రామిక పట్టణాలను, వాణిజ్య జిల్లాలను ఏర్పాటు చెయ్యడం అవసరమని సూచించింది.

పరిశ్రమలకు, వివిధ రంగాలకు చెందిన కంపెనీలకు భవిష్యత్తులో పెట్టుబడుల అవకాశాలపై లోతైన అవగాహన పొందడానికి ఈ ర్యాంకులు ఉపయోగపడతాయని ప్రకటించింది.

**వివిధ అంశాలలో అగ్రస్థానంలో ఉన్న నగరాలు**

| | |
|---|---|
| మానవ వనరుల పెట్టుబడి | – చెన్నై |
| ఇంధనం–విద్యుత్ | – ముంబయి |
| నీరు | – బెంగుళూరు, భువనేశ్వర్ |
| మొబిలిటీ–రవాణా | – ముంబయి |
| పర్యావరణం–ఆరోగ్య–భద్రత | – చెన్నై |
| పాఠశాలలు–కాలేజీలు | – బెంగుళూరు, ఛండీఘర్ |
| గృహవసతి | – గూర్గాం |
| వైద్య సౌకర్యాలు | – చెన్నై |

| | | |
|---|---|---|
| నిపుణులను ఆకర్షించే సత్తా | - | బెంగుళూరు |
| వాతావరణం | - | బెంగుళూరు |
| ఆఫీసుకు వసతి కల్పన | - | బెంగుళూరు |
| మాల్స్‌-మల్టీ ప్లెక్స్‌లు | - | గుర్గాం |
| Helping Hand Available | - | ముంబయి |
| సహాయం పొందరాని తగిన | | |
| మౌలిక సదుపాయాలు | - | కోల్‌కతా |
| నగర సంస్కృతి | - | బెంగుళూరు, భువనేశ్వర్‌, జైపూర్‌, కోల్‌కతా, ముంబయి |
| గేట్‌వేలు | - | భువనేశ్వర్‌, చెన్నై |
| **మొత్తం మీద** | **-** | **బెంగుళూరు** |

ఈ అంశాల ఆధారంగా 21 నగరాలు పొందిన ర్యాంకులు..

| ర్యాంకు | నగరం | స్కోరు |
|---|---|---|
| 1 | బెంగుళూరు | 129.56 |
| 2 | చెన్నై | 127.84 |
| 3 | ముంబయి | 123.64 |
| 4 | పూనా | 122.64 |
| 5 | ఇండోర్‌ | 121.04 |
| 6 | భువనేశ్వర్‌ | 119.84 |
| 7 | కోయంబత్తూర్‌ | 119.84 |
| 8 | అహమ్మదాబాద్‌ | 119.44 |
| 9 | నాగపూర్‌ | 119.36 |
| 10 | కొచ్చి | 117.92 |
| 11 | ఛండీఘర్‌ | 117.28 |
| 12 | హైదరాబాద్‌ | 116.00 |
| 13 | మంగుళూరు | 115.84 |
| 14 | వదోధర | 115.12 |
| 15 | జైపూర్‌ | 114.80 |
| 16 | కాలికట్‌ | 114.48 |
| 17 | నోయిడా | 114.40 |
| 18 | కోల్‌కతా | 114.24 |
| 19 | గుర్గాన్‌ | 114.08 |
| 20 | నవీ ముంబయి | 111.68 |
| 21 | విశాఖపట్టణం | 111.68 |



# హైదరాబాద్‌ - ర్యాంకు 12

హైదరాబాద్‌ ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత పెద్ద నగరం. మూసీనది ఒడ్డున 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం నగరం జనాభా 68 లక్షలు. భారతదేశంలో వేగవంతంగా పెరుగుతున్న మెట్రోపాలిటన్‌ నగరం. భారతదేశంలో అత్యంత జనాభా గల నగరాలలో ఇది నాలుగవది.

భారతదేశంలో ఐ.టి. రంగంలో ప్రముఖ స్థానంలో వుంది. ఐ.టి. ఎగుమతులలో ప్రధాన కేంద్రంగా వుంది. భారతదేశంలో ఇదొక సిలికాన్‌ నావీగా ఎదిగే దారిలో వుంది. ఈ నగరం ఫార్మా, ఇన్సూరెన్స్‌, టూరిజం రంగాలలో ప్రధానమైనదిగా ఎదుగుతున్నది.

సంప్రదాయ మాన్యుఫ్యాక్చరింగ్‌ నగరం నుండి ఇప్పుడు కాస్మోపాలిటన్‌ పారిశ్రామిక సేవల కేంద్రంగా రూపాంతరం చెందింది. 1990 నుండి ఐ.టి, ఐ.టి సంబంధిత సేవలు, ఇన్సూరెన్స్‌, ఫైనాన్షియల్‌ సంస్థలు సేవారంగాన్ని విస్తృత పరిచాయి. ఈ మౌలిక ఆర్థిక కార్యకలాపాల వల్ల అనుబంధ రంగాలకు ఊపు వచ్చింది. వ్యాపార, వాణిజ్యం, రవాణా, స్టోరేజి, కమ్యూనికేషన్లు, రియల్‌ ఎస్టేట్‌, చిల్లర వ్యాపారాలు వృద్ధి చెందాయి.

- హైదరాబాద్‌ భారతదేశంలో ఫార్మాస్యూటికల్స్‌కి రాజధానిగా పేరు తెచ్చుకుంది. చాలా ఫార్మాస్యూటికల్‌, బయోటెక్నాలజీ పరిశ్రమలున్నందున దీనిని జనోమ్‌ వాలీ ఆఫ్‌ ఇండిగా పిలుస్తున్నారు.

- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ఇది ఒక గ్లోబల్ కేంద్రం. అందువల్లనే దీనికి సైబర్ సిటీ – సైబరాబాద్ పేర్లు వచ్చాయి. హైటెక్ సిటీ పేరుతో సాంకేతిక మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల మల్టీనేషనల్ కంపెనీలు హైదరాబాద్‌కు తరలివచ్చాయి.
- వివిధ శాస్త్ర సాంకేతిక విభాగాలలో పేరు ప్రతిష్టలు గల కాలేజీలు, శిక్షణా సంస్థలు వున్నాయి. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఛార్టర్డ్ ఫైనాన్షియల్ ఎనలిస్ట్స్ ఆఫ్ ఇండియా లాంటి బిజినెస్ మెనేజ్‌మెంట్ స్కూల్స్‌తో పాటు ఉస్మానియా మెడికల్ కాలేజీతో పాటు ఇతర ప్రధాన మెడికల్ స్కూల్స్ వున్నాయి.
- బయో మెడికల్, బయో టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ స్టడీ అండ్ రీసెర్చ్‌కి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉంది.

ఈ నగరం 2002లో నేషనల్ గేమ్స్‌ని, 2009లో ప్రపంచ స్నూకర్ ఛాంపియన్ షిప్ వంటి జాతీయ, అంతర్జాతీయ ఆటలకు ఆతిథ్యమిచ్చింది.

### హైదరాబాద్ - కీలకమైన అంశాలు

**KEY FINDINGS**

| Parameter | Max | Score |
|---|---|---|
| Human Capital | 20.8 | 15.6 |
| Energy | 19.2 | 13.44 |
| Water | 16 | 12 |
| Mobility/Transport | 14.4 | 10.8 |
| EHS (Environment, Health & Safety) | 12.8 | 10.24 |
| Schools & Colleges | 11.2 | 8.96 |
| Housing | 11.2 | 5.6 |
| Healthcare | 9.6 | 7.2 |
| Ability to attract talent | 9.6 | 6.72 |
| Climate | 8 | 5.6 |
| Office space Availability | 8 | 6.4 |
| Malls and Multiplexes | 4.8 | 3.36 |
| Helping Hand Available | 4.8 | 3.12 |
| Infrastructure for Helping Hand (How to take care of Helping Hand) | 4.8 | 3.12 |
| City Culture | 3.2 | 2.72 |
| Getaways | 1.6 | 1.12 |
| *Total Score (Out of 160)* | *160* | *116* |

### జి.ఐ.ఆర్.ఇ.యం. పరిశీలనలు

భారతదేశంలోని 21 నగరాలలో హైదరాబాద్‌కు 12వ ర్యాంకు లభించింది. మానవ వనరుల పెట్టుబడి, నీటి యాజమాన్యం, రవాణా, ఇ.హెచ్.ఎస్. (ఎన్విరాన్‌మెంట్, హెల్త్, సెక్యూరిటీ)లలో సాధారణ స్థితి (Marginally Good)లో వుండగా వైద్య సేవలలో మంచి స్థితిలోఉంది (Good). పోతే విద్యుత్, గృహవసతి నిపుణుల ఆకర్షణ, వాతావరణం, ఆఫీసు వసతి అందుబాటు వంటి అంశాలలో వెనకబడింది.



## విశాఖపట్టణం - ర్యాంకు 21

భారతదేశంలో దక్షిణ తూర్పుతీరంలో వున్న నౌకాశ్రయ నగరం విశాఖపట్టణం. దీనిని స్టీల్‌సిటీ అని కూడా పిలుస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారం నగరం జనాభా 17,30,320. ప్రధానమైన ప్రభుత్వ, ప్రయివేటు రంగాల పరిశ్రమల నుండి పెద్ద వాణిజ్య పెట్టుబడులను ఆకర్షిస్తున్నది. భారతదేశంలో తూర్పుతీరాన వున్న ముఖ్యమైన నౌకాశ్రయం. ఇక్కడ భారీ పరిశ్రమలు, ఫిషరీస్ అండ్ మెరైన్ ఫుడ్స్, పవర్ జనరేషన్, ఆపరల్స్ అండ్ టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, జనరల్ ఇంజనీరింగ్ రిఫైనరీస్, బయోటెక్, ఫార్మా స్యూటికల్స్ అండ్ కెమికల్స్ పరిశ్రమలు వున్నాయి.

- విశాఖనగరం అటు కలకత్తాకి, ఇటు చెన్నైకి మధ్యలో వుంది. రైలు, రోడ్డు, సముద్ర మార్గాలతో మంచి రవాణా సౌకర్యాలు కలిగి వుంది.
- విశాఖ ఉక్కు కర్మాగారం, హిందూస్థాన్ పెట్రోలియం సంస్థలు మల్టీ బిలియన్ డాలర్ల పెట్టుబడులతో వున్న సంస్థలు కావడం వల్ల విశాఖపట్టణం పారిశ్రామిక పటంలో స్థానం పొంది భవిష్యత్‌లో వాణిజ్య పెట్టుబడులను ఆకర్షించేదిగా వుంది.
- విశాఖపట్టణంలో చాలా సెజ్‌లు వున్నాయి. ఎ.పి.ఇ.ఐ.సి కి చెందిన ప్రత్యేక ఆర్థిక జోన్, (5,770 ఎకరాల విస్తీర్ణంతో) అచ్యుతాపురంలో బ్రాండిక్స్ ఎపరాల్ సిటీలో టెక్స్‌టైల్ ఆధారిత సెజ్ (1000 ఎకరాలు)లు వున్నాయి.
- ఈ పారిశ్రామిక జోన్‌ను గంగవరం పోర్టుకు కలిపే రైల్వే లైను నిర్మాణంలో వుంది. ఇది వ్యాపారాభివృద్ధిని పెంచుతుంది.
- జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ సెజ్ భారతదేశంలో వున్న ఏకైక ఫార్మా స్యూటికల్ సెజ్. అందులో అమెరికా, జర్మనీ, జపాన్‌కు చెందిన కంపెనీలతో సహా మొత్తం 38 ఫార్మా స్యూటికల్ కంపెనీలున్నాయి.
- విశాఖపట్టణంలో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ తన రెండవ రీసెర్చ్ సెంటర్‌ను నెలకొల్పాలని భావిస్తున్నది.
- విశాఖపట్టణం స్పెషల్ ఎక్స్‌పోర్ట్ జన్ వల్ల ఎక్స్‌పోర్ట్ ఓరియన్‌టెడ్ పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలతో పాటు పారిశ్రామిక యూనిట్ల ఎగుమతులకు మంచి మౌలిక వసతులు లభిస్తాయి.
- ఈ నగరంలో ఇంగ్లీషు మాట్లాడే గ్రాడ్యుయేట్స్ చాలామంది వున్నారు.

## విశాఖపట్టణం - కీలకమైన అంశాలు

## KEY FINDINGS

| Parameter | Max | Score |
|---|---|---|
| Human Capital | 21 | 14.56 |
| Energy | 19 | 13.44 |
| Water | 16 | 12 |
| Mobility/Transport | 14 | 10.08 |
| EHS (Environment, Health & Safety) | 13 | 8.96 |
| Schools & Colleges | 11 | 8.4 |
| Housing | 11 | 6.72 |
| Healthcare | 9.6 | 7.2 |
| Ability to attract talent | 9.6 | 6.72 |
| Climate | 8 | 5.6 |
| Office space Availability | 8 | 5.2 |
| Malls and Multiplexes | 4.8 | 2.88 |
| Helping Hand Available | 4.8 | 3.6 |
| Infrastructure for Helping Hand (How to take care of Helping Hand) | 4.8 | 3.12 |
| City Culture | 3.2 | 1.92 |
| Getaways | 1.6 | 1.28 |
| *Total Score (Out of 160)* | *160* | *111.68* |

### జి.ఐ.ఆర్.ఇ.యం. పరిశీలనలు

విశాఖపట్టణం 111.68 పాయింట్లతో 21వ ర్యాంకులో వుంది. నగరంలో మంచి నీటి వసతి, స్కూల్స్-కాలేజీలు, వైద్య సేవలు సహాయం అందించే స్థితి వుంది. మిగిలిన 11 అంశాలలో ఈ నగరం బాగా తక్కువ స్కోరును నమోదు చేసింది. వీటిని తక్షణమే చక్కదిద్దాలి. లేకపోతే ఈ పట్టణం పెట్టుబడులను ఆకర్షించే స్థితిని కోల్పోతుంది.

### జి.ఐ.ఆర్.ఇ.యం. సిఫారసు

ఇటీవలి రాజకీయ, పాలనాపరమైన అలజడులు పారిశ్రామిక రంగం అంతటినీ అభద్రతకు గురిచేసింది.

ప్రస్తుతం తెలంగాణా సమస్యతో రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు దాదాపు స్తంభించిపోయాయి. ఇది రోజువారీ వ్యాపారాలకి అవరోధాలు కల్పించడమే కాకుండా బయట నుండి పెట్టుబడులు పెట్టే వారిలో ఈ నగరాల మీద నమ్మకాన్ని దెబ్బతీసింది. ◆

# తెలంగాణపై అఖిలపక్షం నిష్ప్రయోజనం: జేపీ

ఆంధ్రప్రదేశ్ విభజనపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేయాలన్న కేంద్రప్రభుత్వ తాజా నిర్ణయం ఆ అంశంపై కేంద్రం ఆడుతున్న అవకాశవాద నాటకంలో మరో అంకమేనని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అభివర్ణించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలన్నీ ప్రాంతాలవారీగా విడిపోయిన నేపథ్యంలో మరోసారి వాటితో సంప్రదింపులు జరపటం వల్ల ఫలితం ఉండదని జేపీ అన్నారు. కొన్ని పార్టీలను ఇరుకున పెట్టి అధికార పార్టీకి ప్రయోజనాలను చేకూర్చిపెట్టేందుకు ఈ నాటకం కొంత ఉపయోగపడుతుందన్నారు.

నవంబరు 1, ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యాలయంలో మహాత్మాగాంధీ, డా॥ బీఆర్ అంబేద్కర్, పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం జేపీ మాట్లాడుతూ... శాసనసభ్యులతో, తెలంగాణ, కోస్తాంధ్ర, రాయలసీమ సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ)లు సహా పౌరసమాజ సంస్థల ప్రతినిధులతో వేర్వేరుగా చర్చలు జరపాలని, అవసరమైతే జిల్లాలవారీగా కూడా కూర్చోబెట్టి సంప్రదింపులు జరపాలని కోరారు.

రాష్ట్ర విభజనపై కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతంలోని ప్రజల భయాందోళనలు ఎంత స్వచ్ఛమైనవో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం ఈ ప్రాంతంలోని ప్రజలు చేస్తున్న డిమాండ్ కూడా అంతే బలమైనదని జేపీ అన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోని ప్రజలు లేవనెత్తుతున్న అంశాలపై చర్చించి భారత ప్రభుత్వం, రాజకీయ పార్టీలు ఒక సమగ్ర, సామరస్య పరిష్కారాన్ని సాధించాలన్నారు.

దేశానికి స్వతంత్రం వచ్చాక అనేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని, అయితే రాష్ట్రాల పునర్విభజన కమిషన్ల ద్వారా లేదా సంబంధిత అన్ని వర్గాల ప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం ద్వారానే వాటిని ఏర్పాటుచేశారని జేపీ గుర్తు చేశారు. జార్ఖండ్ రాష్ట్రాన్ని తన శవం మీదే ఏర్పాటుచేయాలని బీహార్ ముఖ్యమంత్రిగా హూంకరించిన లాలూ ప్రసాద్ యాదవ్ ఆ తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పాటుకు తానే స్వయంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారని, సంయమనం, నిరంతర సంప్రదింపుల ద్వారా కేంద్రం ఏకాభిప్రాయాన్ని సాధించటం వల్లే ఈ మార్పు సాధ్యమైందని అన్నారు.

మెజారిటీ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు కాబట్టి మైనారిటీ ప్రజలకు రాష్ట్రం ఏర్పాటు ఎప్పటికీ సాధ్యం కాదని కొన్ని వర్గాలు చేస్తున్న వాదనను జేపీ తోసిపుచ్చారు. 2000 సంవత్సరంలో ఏర్పడిన మూడు రాష్ట్రాలూ – జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాంచల్ – తమ మాతృరాష్ట్రాలలోని మైనారిటీ ప్రజలతోనే ఏర్పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రశంసనీయరీతిలో ప్రజల సెంటిమెంట్లని గౌరవించిందని, కేంద్రపాలిత ప్రాంతాల ఆమోదం అక్కర్లేకపోయినా వాటిలో మార్పులుచేర్పులు చేయలేదని గుర్తుచేశారు. ఉదాహరణకి, తూర్పు గోదావరి జిల్లాలోని యానాం అనే ఒక చిన్న గ్రామం పాండిచ్చేరిలో భాగంగానే కొనసాగుతోందని, కేంద్రం తల్చుకుంటే ఒక్క కలంపోటుతో ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరిలో కలిపేయవచ్చని అన్నారు. అదేవిధంగా, కొంకణ ప్రాంతాలను కర్ణాటకలో, మరాఠీ ప్రాంతాలను మహారాష్ట్రలో కలిపేసి గోవాను అనిశ్చితిలోకి నెట్టే ప్రయత్నాన్ని కేంద్రం చేయలేదన్నారు.

ఒక పెద్ద రాష్ట్రాన్ని విభజించి కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయటం ఎప్పుడూ సమస్యలతో కూడినదని జేపీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయంలో, ఉద్యోగులు, నీటి వనరులు, విద్యుత్తు, ఆదాయాలు, అప్పులు తదితర సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రధానసమస్యలు హైదరాబాద్, వెనకబడిన రాయలసీమ ప్రాంతం విషయంలోనే ఉన్నాయన్నారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా హైదరాబాద్ వంటి ఒక ఆర్థికకేంద్రం, మహానగరాన్ని కొత్తగా ఏర్పడుతున్న తెలంగాణ రాష్ట్రంలో భాగంచేయాలని ప్రతిపాదించటమైందని, దీంతో రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల ప్రజల్లో అభద్రత, భయాలు చెలరేగాయని

అన్నారు. తనదైన ప్రత్యేక సమస్యలతో ఆర్థికంగా వెనకబడిన రాయలసీమ హైదరాబాద్ వంటి ఒక మహానగరం అండను కోల్పోతుందన్నారు.

ఈ సమస్యలన్నీ కూడా పరిష్కరంలేనంత అసాధ్యమైనవి కావని జేపీ అన్నారు. కావలసిందల్లా – సహనం, ముందుచూపు అన్నారు. భారత ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ప్రజాప్రతినిధులతో, పౌర సమాజ ప్రతినిధులతో చర్చలు జరిపి వారి భయాల్ని, అభద్రతల్ని అర్థం చేసుకుని పరిష్కారాల్ని ఒక కొలిక్కి తేవాలని జేపీ అన్నారు. వాటి ప్రాతిపదికన స్థూల ఏకాభిప్రాయాన్ని సాధించాలన్నారు. అప్పుడు కూడా, ఏ రకమైన విభజన చేసినా, అది రాజకీయంగా ఉండాల్సిందే తప్ప ప్రజలను భావోద్వేగపరంగా, ఆర్థిక, సామాజిక పరంగా విభజించేదిగా ఉండకూడదన్నారు. తెలుగు ప్రజలందరూ ఒకే భాషకు మాత్రమే కాకుండా ఒకే సంస్కృతి, చరిత్ర, ఆచార సంప్రదాయాలకు కూడా వారసులన్నారు.

ఈ పరిష్కారాన్ని సాధించటానికి బదులు, కేంద్ర ప్రభుత్వం ఒక నాటకం తర్వాత మరో నాటకానికి తెర లేపుతూ వచ్చే ఎన్నికలలో అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేందుకు రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని జేపీ అన్నారు. సంప్రదాయాలను, గతంలో పాటించిన ప్రమాణాలను విస్మరించి కేంద్రప్రభుత్వం ఏకపక్ష, నియంతృత్వ నిర్ణయాలను తీసుకుని ప్రజల మీద రుద్దితే, భారతదేశం తన ఫెడరల్ లక్షణాన్ని కోల్పోయి పూర్వపు సోవియెట్ యూనియన్ లేదా యుగోస్లోవియా లేదా పాకిస్థాన్‌లాగా తయారై ముక్కచెక్కలవుతుందని జయప్రకాష్ నారాయణ్ హెచ్చరించారు.

లోక్‌సత్తా పార్టీ నేతలు డి.వి.వి.ఎస్ వర్మ, ఎన్. సరోజాదేవి, ఎం. సత్యనారాయణ సమావేశంలో పాల్గొన్నారు. ◆

# రావూరి మృతి తెలుగు రచనారంగానికి పెద్ద లోటు

## - జేపీ నివాళి

కులం, మతం, ప్రాంతం, భాష, డబ్బు వంటి వాటిని అధిగమించి మానవీయ సంబంధాలను ఏర్పరుచుకునేలా తెలుగు సమాజానికి స్ఫూర్తినిచ్చిన విశిష్ట పాత్రికేయ రచయిత రావూరి భరద్వాజ అని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ నివాళులర్పించారు.




తాను దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించినా అవహేళనల్ని, అవమానాల్ని ఎదుర్కొన్నా అటువంటి వివక్షను సమాజంలో ఇంకెవరూ అనుభవించకూడదనే ఉదాత్త భావనతో జీవితపర్యంతం తన పరిధిలో ఎంతో గాఢతతో భరద్వాజ కృషిచేశారని జేపీ గుర్తుచేశారు. ఆయన రచనలు, జీవితం పరస్పర ప్రభావితంగా సాగటం వల్ల సామాన్యులలో అసామాన్యుడిగా ప్రభావశీల రచనలు చేయగలిగారన్నారు. భరద్వాజ మృతి నిస్సందేహంగా తెలుగు రచనారంగానికి పెద్ద లోటన్నారు. రావూరి కుటుంబసభ్యులకు జేపీ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# నిరంకుశ, నిర్లక్ష్య కేంద్రమంత్రుల బృందాన్ని బహిష్కరిస్తున్నాం

## అన్ని ప్రతిపక్షాలూ కలిసిరావాలి: లోక్‌సత్తా విజ్ఞప్తి



రాష్ట్రంలోని రెండు ప్రాంతాల ప్రజల ఆకాంక్షల్ని గుర్తించి రాష్ట్ర విభజనపై సమగ్ర, సామరస్య పరిష్కారాన్ని రూపొందించాలని, అటువంటి పరిష్కారంలో భాగంగా వచ్చే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని లోక్‌సత్తా తొలినుంచీ చెబుతోందని, సీమాంధ్ర ప్రాంతంలో కూడా అందుకోసం తన వంతు ప్రయత్నాల్ని కొనసాగిస్తోందని, కానీ ప్రస్తుతం కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అటువంటి సమగ్ర, సామరస్య పరిష్కారాన్ని సాధించే దిశగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చే దిశగా కాకుండా సమస్యలను జటిలం చేసి రానున్న ఎన్నికల్లో ఓట్లు, సీట్లు దండుకుందామన్న రీతిలో ఉందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కటారి శ్రీనివాసరావు అన్నారు.

1969-70లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వచ్చినప్పుడు కొన్ని నెలలపాటు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు మన రాష్ట్ర ప్రతినిధులతో కూర్చుని సుదీర్ఘ, సమగ్ర చర్చలు జరిపి ఎట్టకేలకు పరిష్కారాన్ని సాధించారని, అదేరీతిన 1972-73లో ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం వచ్చినప్పుడు కూడా కొన్ని నెలలపాటు సుదీర్ఘ చర్చలు జరిపి సామరస్యంగా 6 సూత్రాల పథకాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగంలో 371-డి సవరణకి ఏర్పాట్లు చేశారని, కానీ ఇప్పుడు రాష్ట్రం ఉనికినే మార్చే మౌలికమైన అంశం మీద అన్ని ప్రాంతాల ప్రజాప్రతినిధులతో, అన్ని వర్గాల ప్రతినిధులతో సుదీర్ఘమైన, సవివరమైన చర్చలకు ఏమాత్రం అవకాశం కూడా లేకుండా, చెప్పుకునేదేమైనా ఉంటే ఈ-మెయిళ్ల ద్వారా మహజర్లు సమర్పించుకోండని రాష్ట్ర విభజనపై ఏర్పాటైన కేంద్ర మంత్రులు బృందం (జీవోఎం) ఒక ప్రకటన విడుదల చేసి చేతులు దులుపుకుందని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. మన రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కూడా జీవోఎంలోని తమ సహమంత్రుల అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొందన్నారు.

ఒక ఫెడరల్ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పెద్ద రాష్ట్రం ఉనికిని గూర్చిన అంశం, అందునా తొలి భాషాప్రయుక్త రాష్ట్రం భవిష్యత్తు గుర్చిన అంశంపై నిర్ణయం తీసుకునేటప్పుడు అమలుచేయవలసిన కనీస జాగ్రత్తలు, ఏర్పాట్లు, పద్ధతులు పాటించలేదని, ఇంత అత్యంత కీలకమైన అంశం మీద ఇంత ఉదాసీనంగా, యధాలాపంగా వ్యవహరించటం అహంకారానికి, నియంతృత్వ ధోరణికి, అసమర్థతకు, రాజకీయ అపరిపక్వతకు తిరుగులేని నిదర్శనమని శ్రీనివాసరావు అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, దేశ ఐక్యతను కాపాడతామని ప్రమాణం చేసిన కేంద్ర ప్రభుత్వం ఆ ప్రమాణాన్ని నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని, దేశ భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యంగా, ఫెడరల్ వ్యవస్థ పట్ల అవగాహనారాహిత్యంతో అవివేకమైన తుగ్లక్ పాలనలాగా, చిన్న పిల్లలు సర్వశక్తిమంతుల ఆట ఆడుతున్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. అందుకే కేంద్ర మంత్రుల బృందాన్ని లోక్‌సత్తా నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ, బహిష్కరిస్తోందని ప్రకటించారు. నిర్లక్ష్య, నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తున్న జీవోఎంని బహిష్కరించాలని అన్ని ప్రతిపక్షపార్టీలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. విపక్షాలేవీ జీవోఎంకి నివేదికలు ఇవ్వవద్దని కోరారు. ◆

# చర్చలతో సామరస్య పరిష్కారాన్ని సాధించాలి

**- దిలీప్ శంకర్‌రెడ్డి**

రాష్ట్రం ఏర్పాటు ఉపద్రవం కాదు, సర్వరోగ నివారిణి కూడా కాదు. అందుచేతనే సమగ్ర, సామరస్య పరిష్కారంలో భాగంగా వచ్చే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుని స్వాగతిస్తామని లోక్‌సత్తా పార్టీ స్పష్టంగా తన వైఖరిని ప్రకటించింది. అన్ని ప్రాంతాలలో, అన్ని సందర్భాలలో ఇదే మాట చెప్పింది. అయితే ఆంధ్రప్రదేశ్ తొలి భాషాప్రయుక్త రాష్ట్రమని, అందునా రాజధాని ఉన్న ప్రాంతం నుంచి విభజన డిమాండ్ వచ్చిందని గుర్తెరిగి కోస్తాంధ్ర, రాయలసీమ ప్రజల భయాందోళనలను పరిగణలోకి తీసుకుని సయోధ్యను కుదిర్చే ప్రయత్నం చేయకుండా ఏకపక్షంగా, నియంతృత్వ ధోరణితో, కాంగ్రెస్ పార్టీ సొంత వ్యవహారంలా, తెలుగు ప్రజల మధ్య చిచ్చుపెట్టి తాత్కాలిక లబ్ధి పొందాలనే దుర్రాజకీయంతో కేంద్ర కేబినెట్ రాష్ట్ర విభజన నిర్ణయం ప్రకటించటాన్ని లోక్‌సత్తా పార్టీ నిర్ద్వంద్వంగా ఖండిస్తోంది. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా కోస్తాంధ్ర, రాయలసీమలో బలమైన ప్రజాభిప్రాయం ఉన్నందున ఈ సమస్యను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.

- ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని పట్టించుకోం, మీ ఆందోళనలతో మాకు పనిలేదు, మా ఇష్టమొచ్చినట్టు విభజించేస్తాం, ఏమైనా చెప్పుకోవాలంటే ఈ-మెయిళ్ల ద్వారా చెప్పుకోండి అని రాచరిక ధోరణితో, నియంతృత్వ ధోరణితో విభజన ప్రక్రియను చేపట్టింది. కేంద్రం ఈ ఆధిపత్య ధోరణికి స్వస్తిచెప్పాలి. భారత్ వంటి రిపబ్లిక్ దేశంలో బలవంతంగా రాష్ట్రాన్ని విడదీయలేరు, కలిపి ఉంచలేరు.

- వల్లభాయ్ పటేల్, నెహ్రూ, అంబేద్కర్ వంటి వారు ఎంతో కృషి చేసి రూపుదిద్దిన ఫెడరల్ స్ఫూర్తిని కాలరాస్తూ రాష్ట్రాలను మునిసిపాలిటీలుగా మార్చేస్తూ కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల తెలంగాణ ప్రజలకు కూడా భవిష్యత్తులో ప్రమాదకరపరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. కేంద్రం, రాష్ట్రాల నుంచి అధికారాల్ని స్థానిక ప్రభుత్వాలకు వికేంద్రీకరించాల్సిన ఈ సమయంలో కేంద్రం ఇష్టమొచ్చినట్టు రాష్ట్ర విభజన చేస్తే మన ఫెడరల్ వ్యవస్థే ప్రమాదంలో పడుతుంది. కాబట్టి, రాష్ట్రంలోని సంక్షోభానికి సమగ్ర, సామరస్య పరిష్కారం కోసం ప్రయత్నాలు ప్రారంభించాలి.

- రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ అంశంపై చర్చించి మనమే ఒక నిర్ణయం తీసుకుని కేంద్రానికి పంపుదామని లోక్‌సత్తా అనేకసార్లు కోరినా ఏ పార్టీ పట్టించుకోలేదు. ఇప్పటికైనా అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ పెట్టాలి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రతినిధులతో తెలుగు నేల మీదే చర్చలు జరిపి సయోధ్యతో కూడిన పరిష్కారం చూపాలి.

- ఒకరు గెలిస్తే మరొకరు ఓడిపోవాల్సిందే అనే జీరో సమ్ గేమ్ కాదిది. రాష్ట్ర విభజనలో ఒక ప్రాంతంలోని తెలుగువారు గెలిచేవారుగా, ఇంకో ప్రాంతంలోని తెలుగు ప్రజలు ఓడిపోయేవారుగా ఉండకూడదు.

- ఎవరు ఎన్ని విద్వేషాలను రెచ్చగొడుతున్నా, ఇరుప్రాంతాలలోని తెలుగువారు భావోద్వేగాలతో ఒకరినొకరు కించపరుచుకోవద్దు. ఒకరి అభిప్రాయాలను ఇంకొకరు అవమానించవద్దు. ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసే గొంతులు, రాష్ట్ర విభజన పట్ల ఆక్రోశాన్ని వ్యక్తం చేసే గొంతులు - ఇద్దరూ ఒకరి ఆకాంక్షల్ని ఇంకొకరు గౌరవించుకోవటం చాలాఅవసరం.

ఈవేళ ఆంధ్రప్రదేశ్ సంక్షోభాన్ని పరిష్కరించే తీరు మీదే మన ఫెడరల్ వ్యవస్థకు, ప్రజాస్వామ్య పటిష్ఠత ఆధారపడి వుంటుందనే ముందుచూపుతో, రాజ్యాంగం పట్ల లోతైన పరిశీలనతో ఈ సంక్లిష్ట పరిస్థితులలో వ్యవహరించాలని, సయోధ్యతో సమగ్ర పరిష్కారాన్ని అందించాలని రాష్ట్రపతికి, పార్లమెంటుకు, రాజకీయ పార్టీలకు లోక్‌సత్తా పార్టీ విజ్ఞప్తి చేస్తోంది. తెలుగు ప్రజల మధ్య సామరస్యతను పరిరక్షించేందుకు, తెలుగు తేజాన్ని పెంపొందించేందుకు నిబద్ధతతో తన శక్తికి మించి చేస్తున్న బహుముఖ కృషిని లోక్‌సత్తా పార్టీ కొనసాగిస్తుంది. ◆

## రాష్ట్రంలోని సంక్షోభానికి సమగ్ర, సామరస్య పరిష్కారం పూర్తిగా సాధ్యం

# నా అన్నదమ్ముల్లో ఒకరినే ఎంచుకోవాల్సిన నిర్బంధం నాకెందుకు?

### - తెలుగు ప్రజలకు జయప్రకాష్ నారాయణ్ బహిరంగ లేఖ

రాష్ట్ర విభజన అంశానికి సమగ్ర, సామరస్య పరిష్కారం పూర్తిగా ఆచరణసాధ్యమని, కేవలం కాంగ్రెస్ పార్టీ స్వార్థ, వికృత రాజకీయం, దాన్ని ఇతర పార్టీలు అనుసరించటం వల్లే ఇదో సంక్షోభంగా మారిందని, తెలంగాణ, సీమాంధ్ర ప్రాంతాలలోని తెలుగు ప్రజలు భావోద్వేగాలతో ఒకరినొకరు కించపరచుకోవద్దని లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ విజ్ఞప్తి చేశారు.

**ఈ మేరకు తెలుగు ప్రజలకు జయప్రకాష్ నారాయణ్ రాసిన బహిరంగ లేఖను లోక్‌సత్తా పార్టీ వర్గాలు మీడియాకు విడుదల చేశాయి.**

"ఇరుప్రాంతాలలోని నా కుటుంబసభ్యులకు నిండు మనసుతో విజ్ఞప్తిచేస్తున్నాను - ఒకరి అభిప్రాయాలను ఇంకొకరు అవమానించవద్దు. ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసే గొంతులు, రాష్ట్ర విభజన పట్ల ఆక్రోశాన్ని వ్యక్తం చేసే గొంతులు - ఇద్దరూ ఒకరి ఆకాంక్షల్ని ఇంకొకరు గౌరవించుకోవటం చాలా అవసరం. వాటిని సాకారం చేసుకోవాల్సిన తప్పనిసరి బాధ్యత మనందరి మీదా ఉంది. ఇది పూర్తిగా ఆచరణసాధ్యం కూడా" అని జేపీ తన లేఖలో పేర్కొన్నారు.

"అపార ప్రతిష్ఠ, వైభవాలతో విరాజిల్లే మన తెలుగు కుటుంబంలోని నా అన్నదమ్ముల మధ్య ఎవరో ఒకరినే ఎంచుకోవాల్సిన నిర్బంధం నాకు ఎందుకు? ఈవేళ ఒక ప్రాంతం, రేపు మరో ప్రాంతం దహించుకుపోవటం ఎందుకు?

"తెలుగువారి మధ్య సామరస్య పరిష్కారం వచ్చే అవకాశాల్ని కాంగ్రెస్ తన సొంత స్వార్థ ఎన్నికల ప్రయోజనాల కోసం ఎందుకు కాలరాస్తోంది? దేశ ఆర్థికవ్యవస్థనే కాకుండా దేశ ఫెడరల్ వ్యవస్థని, ప్రజాస్వామ్యాన్ని కూడా కూలదోసేలా వ్యవహరించిన ఏకైక పార్టీగా మాత్రం చరిత్రలో కాంగ్రెస్ మిగిలిపోతుంది. యావత్ దేశాన్నీ జైలుగా మార్చి, స్వేచ్ఛకు సంకెళ్లు వేసి, రాష్ట్రాల రాజ్యాంగబద్ధ హక్కుల్ని యథేచ్ఛగా కాలరాసిన ఎమర్జెన్సీ రోజుల్ని ఈ వ్యవహారశైలి మనకు గుర్తుచేస్తోంది.

"ఒకరు గెలిస్తే మరొకరు ఓడిపోవాల్సిందే అనే జీరో సమ్ గేమ్ కాదిది. ఈ కుటుంబంలోపల విజేతలు, పరాజితులు ఎందుకుండాలి?" అని జేపీ ఆవేదనతో ప్రశ్నించారు.

**తెలుగు ప్రజలకు జయప్రకాష్ నారాయణ్ రాసిన బహిరంగ లేఖ స్థూల పాఠం:**

"అపార ప్రతిష్ఠ, వైభవాలతో విరాజిల్లే మన తెలుగు కుటుంబంలోని నా అన్నదమ్ముల మధ్య ఎవరో ఒకరినే ఎంచుకోవాల్సిన నిర్బంధం నాకు ఎందుకు? ఈవేళ ఒక ప్రాంతం, రేపు మరో ప్రాంతం దహించుకుపోవటం ఎందుకు?

ఇరు ప్రాంతాల గుండెఘోషలూ నాకు వినిపిస్తున్నాయి.

దశాబ్దాలక్రితం వినపడీపడనట్టున్న లోగొంతుక అది. కానీ ఈవేళ తన ప్రత్యేకరాష్ట్ర డిమాండ్ కోసం బలమైన నాదంగా మారింది. ఈ గొంతుని పదేపదే వికృత రాజకీయ స్వార్థం కోసం వినియోగించుకుంటున్నా, అది ప్రజల గొంతు కాబట్టి దానికి సముచిత గుర్తింపునివ్వాలి. తెలంగాణలో ఎన్నిక తర్వాత ఎన్నికలో వరసగా ఈ గొంతు ఓటరు తీర్పు రూపంలో వెలువడుతూనే ఉంది.

ఇక రెండో గళం ఆక్రోశంతో, తీవ్ర భయాందోళనలతో నిండివున్నవారిది. రాష్ట్ర విభజనతో సీమాంధ్ర ప్రజల కన్నీటి చారికల ముఖాలకు, రక్తమోడుతున్న హృదయాలకు నేనే ప్రత్యక్షసాక్షిని. ఇక్కడ కూడా పురిగొల్పే వికృత రాజకీయ క్రీడలకు కొదవేమీ లేదు. కానీ ఈ భావోద్వేగం కూడా స్వచ్ఛమైనది, దీన్ని కూడా సముచితంగా గుర్తించాలి.

అందుకే నేనడుగుతున్నాను - ఈ కుటుంబంలోపల విజేతలు, పరాజితులు ఎందుకుండాలి? ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఒకరినే ఎంచుకోవాల్సిన బలవంతపు పరిస్థితి నాకెందుకు?

లోక్‌సత్తా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని మేం బలంగా విశ్వసిస్తాం. తెలంగాణ, సీమాంధ్ర నుంచి కూడా గొప్ప స్థాయి గల నేతలు మా పార్టీలో ఉన్నారు. వీరంతా తెలుగు సంస్కృతిని నరనరానా జీర్ణించుకున్నవారు కారా? వీరు దేశభక్తులు కారా? ఇరుప్రాంతాల న్యాయమైన డిమాండ్లను సమన్వయపరచటం గురించి మేమంతా కూర్చుని చర్చించుకుంటుంటాం.

ఇలాంటి ప్రజాస్వామిక ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ చేయగలదా అని నేను సవాలు చేస్తున్నాను.

పరస్పర విరుద్ధమైన, సంఘర్షించే ప్రజా ప్రయోజనాలను సమన్వయం చేయటమే నిజమైన ప్రజాస్వామ్యమంటే. ఈ కర్తవ్యాన్ని నెరవేర్చే సత్తా లేదని కాంగ్రెస్ చేతులెత్తేసింది కాబట్టి, ఈ దేశాన్ని పరిపాలించే నైతిక హక్కు ఇక వారికి లేదు.

భాష ప్రాతిపదికన ఏర్పడిన రాష్ట్రాన్ని విభజించాలన్నప్పుడు, అది కూడా దేశంలోని అతిపెద్ద నగరాలలో ఒకటిగా, ఆర్థికకేంద్రంగా ఉన్న మహానగరాన్ని కలిగిన ఒక ప్రాంతం నుంచి ఆ డిమాండ్ వచ్చినప్పుడు, అక్కడ సంక్లిష్టత ఏర్పడుతుందని ప్రతి ఒక్కరికీ తెలుసు. అటువంటి పరిస్థితి వల్ల కలిగిన బాధను, ఆక్రోశాన్ని ఊహించుకోవచ్చు. కానీ కాంగ్రెస్ పార్టీకి ఈ ఆలోచనే ఉన్నట్టు కనిపించదు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనే న్యాయమైన డిమాండ్‌ను ప్రకటించేటప్పుడు కాంగ్రెస్ వారు అనుసరించిన నిర్లక్ష్య, అప్రజాస్వామిక పద్ధతులు మనదేశ ఫెడరల్ నిర్మాణాన్ని వ్యవస్థీకృతంగా నాశనం చేస్తాయి. కాంగ్రెస్ పద్ధతుల వల్ల - కదిలించ వీలుగాని పర్వతానికి, ఆపటానికి సాధ్యంగాని శక్తికి మధ్య పోరాటంలా రాష్ట్ర విభజన ప్రక్రియ తయారైంది. ఈరోజు ఆగ్రహావేశాలు రగులుతున్నతీరు రేపు దేశ సమైక్యతకే హానికరంగా పరిణమించవచ్చు. ఈ దేశానికి ఇంతకంటే వినాశకరమైన పనిని కాంగ్రెస్ చేయలేదేమో!

దేశ ఆర్థికవ్యవస్థనే కాకుండా దేశ ఫెడరల్ వ్యవస్థని, ప్రజాస్వామ్యాన్ని కూడా కూలదోసేలా వ్యవహరించిన ఏకైక పార్టీగా మాత్రం చరిత్రలో కాంగ్రెస్ మిగిలిపోతుంది. యావత్ దేశాన్నీ జైలుగా మార్చి, స్వేచ్ఛకు సంకెళ్లు వేసి, రాష్ట్రాల రాజ్యాంగబద్ధ హక్కుల్ని యధేచ్ఛగా కాలరాసిన ఎమర్జెన్సీ రోజుల్ని ఈ వ్యవహారశైలి మనకు గుర్తుచేస్తోంది.

ఇరుప్రాంతాలలోని నా కుటుంబసభ్యులకు నిండు మనసుతో విజ్ఞప్తిచేస్తున్నాను. భావోద్వేగాలతో ఒకరినొకరు కించపరుచుకోవద్దు. ఒకరి అభిప్రాయాలను ఇంకొకరు అవమానించవద్దు. ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేసే గొంతులు, రాష్ట్ర విభజన పట్ల ఆక్రోశాన్ని వ్యక్తం చేసే గొంతులు - ఇద్దరూ ఒకరి ఆకాంక్షల్ని ఇంకొకరు గౌరవించుకోవటం చాలా అవసరం. వాటిని సాకారం చేసుకోవాల్సిన తప్పనిసరి బాధ్యత మనందరి మీదా ఉంది.

ఇది పూర్తిగా ఆచరణసాధ్యమని మనందరికీ తెలుసు కూడా.

మరి అలాంటప్పుడు, తెలుగువారి మధ్య సామరస్య పరిష్కారం వచ్చే అవకాశాల్ని కాంగ్రెస్ తన సొంత స్వార్థ ఎన్నికల ప్రయోజనాల కోసం ఎందుకు కాలరాస్తోంది?

మన జాతినిర్మాతల దార్శనిక సంకల్పం ఆనాడు ఒక్క భారతీయ రక్తం బొట్టు కూడా చిందకుండా ఈ దేశం మొత్తాన్నీ ఏకం చేసింది. కానీ తెలంగాణ, సీమాంధ్ర భాగస్వాముల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు ససేమిరా అని తిరస్కరిస్తూ కాంగ్రెస్ ఈవేళ ఆనాటి వారసత్వాన్ని ఒక ప్రహసనంలా మార్చేసింది. దానికి బదులుగా, ద్వేష రాజకీయాలను, ఎన్నికల క్రీడలను ఆడుతూ, రాష్ట్రం తగలబడుతుంటే కాంగ్రెస్ వారు చోద్యం చూస్తున్నారు. ఏ రకంగానూ వారి ప్రస్తుత పద్ధతులు ఆమోదయోగ్యం కావు.

ఎవరేమన్నా, మనది ఫెడరల్ రిపబ్లిక్. ఒక రాష్ట్రంపై కేంద్రం నియంతృత్వ ధోరణితో వ్యవహరించలేదు. రాష్ట్ర విభజనపై చట్టసభలో సమగ్రంగా చర్చించాలని అనేకసార్లు నేను అన్ని పార్టీలనూ అభ్యర్థించాను. ఎవరూ వినిపించుకోలేదు.

ఒకరు గెలిస్తే మరొకరు ఓడిపోవాల్సిందే అనే జీరో సమ్ గేమ్ కాదిది. కుటుంబంలో ఒకరిని కాదని, ఇంకొకరిని ఎంచుకోవాల్సిన నిర్బంధం నాకెందుకు?" ◆

ప్రభుత్వ పథకం సమాచారం

# భారత్ నిర్మాణ్ అమలు తీరుతెన్నులు

**గ్రామాల్లో మౌలిక సౌకర్యాల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన పథకమిది. ఇందులో ప్రధానంగా రహదారులు, గృహకల్పన, తాగునీరు, సాగునీరు, టెలికం-ఐటీ సేవల కల్పన, విద్యుదీకరణ... ఇలా ఆరు పథకాలు ఉన్నాయి. వీటిలో రోడ్లు, గృహాలు, తాగునీటి సరఫరాల పథకాలు గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోకి వస్తాయి.**

2005-09 మధ్య భారత్ నిర్మాణ్ తొలి దశ అమలు చేశారు. దీనికి మొత్తం బడ్జెట్ రూ. 1.74 లక్షల కోట్లు. ప్రస్తుతం రెండో దశ అమలవుతోంది. ఇందులో ఒక్క రహదారుల అభివృద్ధికే రూ. 1.32 లక్షల కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకాలకు నిధులు భారీగానే కేటాయిస్తున్నారు. ఈ వివరాలు ఒక్కసారి పరిశీలిద్దాం.

### ఇందిరా ఆవాస్ యోజన (ఐఏవై) కేటాయింపులు

| | |
|---|---|
| **2013-14** | **రూ. 15,184 కోట్లు** |
| **2012-13** | **రూ. 11,075 కోట్లు** |

- 2002 జనాభా లెక్కల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న కుటుంబాలు, ఎస్సి/ఎస్‌టిలు, వికలాంగులు, బీపీఎల్ మైనారిటీలు ఈ పథకంలో లబ్ధిదారులు.
- 2011-12లో దేశవ్యాప్తంగా మొత్తం 28.77 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా, 19.19 లక్షల ఇళ్లను మంజూరు చేశారు. పూర్తయినవి 6.22 లక్షలు (21.64 శాతం మాత్రమే).
- 2012-13లో 30.09 లక్షల లబ్ధిదారులను నమోదు చేశారు. ఇందులో 20.57 లక్షల మందికి ఇళ్లు మంజురయ్యాయి. ఆగస్టు నాటికి 3.83 లక్షల ఇళ్ళు నిర్మించారు.
- ఆర్థిక సాయం పెంపు : ప్రస్తుతం సాధారణ స్థలాల్లో నిర్మించే ఇంటికి లబ్ధిదారులకు ఇచ్చే ఆర్థిక సాయం రూ. 45,000గా, కొండ ప్రాంతాల్లో ఇంటికి రూ. 48,500గా అమలులో ఉంది. మైదాన ప్రాంతాల్లో సాయాన్ని రూ. 70,000కు, కొండ ప్రాంతాల్లో రూ. 75,000కు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ చిదంబరం 2013-14 బడ్జెట్‌లో ప్రకటించారు. ఇంకా 82 మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో ఒక్కో ఇంటికి సాయాన్ని రూ. 48,500గా నిర్ణయించారు.

### ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన కేటాయింపులు

| | |
|---|---|
| **2013-14** | **రూ. 21,700 కోట్లు** |
| **2012-13** | **రూ. 24,000 కోట్లు** |

- మారుమూల గ్రామీణ ప్రాంతాలకూ రోడ్డు సదుపాయాన్ని కల్పించే ఉద్దేశంతో 2000లో ప్రారంభించిన ఈ పథకానికి పూర్తిగా కేంద్రం నిధులు అందిస్తుంది. 2005లో కేంద్ర ప్రభుత్వం దీన్ని భారత్ నిర్మాణ్‌లోకి చేర్చింది.
- 2012-13లో కొత్త నిర్మాణ లక్ష్యం భారీగా తగ్గిపోయి, 3,000 కిలోమీటర్లకే పరిమితమైంది. ఇందులో కూడా కేవలం 996 కిలోమీటర్లే (అక్టోబర్ వరకూ) పూర్తయ్యాయి. మొత్తం 505 ప్రాంతాలకుగాను 75 ప్రాంతాల్లోనే కార్యక్రమం జరిగింది. ఇక గత ఏడాది అక్టోబర్ నాటికి రూ. 1700 కోట్లు ఖర్చయ్యాయి.
- ఫేజ్-1 దశలో పూర్తిగా రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసిన 7 రాష్ట్రాలకు ఫేజ్-2 దశలో రోడ్ల నిర్మాణం కోసం నిధులను కేటాయించనున్నట్లు బడ్జెట్‌లో శ్రీ చిదంబరం ప్రకటించారు. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. ఇతర రాష్ట్రాల్లో ఫేజ్-1 కొనసాగుతుంది.

### రాజీవ్‌గాంధీ తాగునీటి మిషన్ కేటాయింపులు

| | |
|---|---|
| **2013-14** | **రూ. 11,000 కోట్లు** |
| **2012-13** | **రూ. 10,500 కోట్లు** |

- దేశంలో తాగునీటి సౌకర్యం లేని (అన్‌కవర్డ్) అన్ని

మారుమూల గ్రామీణ ప్రాంతాలకూ తాగునీటిని అందించాలనేది ఈ పథకం లక్ష్యం.

- 2012-13లో నాణ్యమైన తాగునీటి సౌకర్యం లేని 26,521 ప్రాంతాలకు ఈ పథకం కింద నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా, సెప్టెంబర్ నాటికి 4,036 ప్రాంతాలు (15.22%) కవర్ అయ్యాయి.
- పాక్షిక తాగునీటి సౌకర్యం ఉన్న 1,15,139 ప్రాంతాలకు పూర్తి స్థాయిలో నీటిని అందించాలనేది 2012-13 లక్ష్యం. ఇందులో సెప్టెంబర్ నాటికి 27,273 ప్రాంతాలు (23.61%) సౌకర్యానికి నోచుకున్నాయి.
- సెప్టెంబర్ వరకు దాదాపు రూ. 3 వేల కోట్ల నిధులు మాత్రమే ఖర్చయ్యాయి.
- కరువు ప్రభావిత ప్రాంతాల్లో 2012-13 ఏడాదికిగాను ఈ పథకానికి అదనపు నిధులను కేంద్రం మంజూరు చేసింది.

### రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన కేటాయింపులు

**2013-14 రూ. 4,500 కోట్లు**
**2012-13 రూ. 4,900 కోట్లు**

- విద్యుత్ సౌకర్యం లేని లక్ష గ్రామాలకు కరెంటు.. దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న 2.34 కోట్ల కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలనే లక్ష్యంతో 2005లో ఈ పథకం ప్రారంభమైంది. నోడల్ ఏజెన్సీగా ఆర్ఈసీ వ్యవహరిస్తోంది.
- ఇప్పటిదాకా కనీసం 300 కుటుంబాలున్న గ్రామాలకు విద్యుదీకరణ లక్ష్యంకాగా, ఇకపై 100 కుటుంబాలున్న గ్రామాలకూ పూర్తి విద్యుదీకరణ చేయాలనేది ప్రణాళిక.
- 2012-13లో 14,500 విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలను లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటిదాకా 5,050 గ్రామాలకు విద్యుత్ సదుపాయాన్ని కల్పించగలిగారు.
- ఇక 36.80 లక్షల బీపీఎల్ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలన్న లక్ష్యంలో 11.20 లక్షల కుటుంబాలకు ఈ సదుపాయం కలుగచేశారు.
- ఇక 2013-14లో 3,300 విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు విద్యుదీకరణ, 20 లక్షల బీపీఎల్ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

### గ్రామీణ టెలిఫోన్ పథకం కేటాయింపులు



**2013-14 రూ. 3,000 కోట్లు**
**2012-13 రూ. 3,000 కోట్లు**

- 2014 కల్లా గ్రామాల్లో ప్రతి 100 మందిలో కనీసం 40 మందిని వినియోగదారులుగా చేయాలనేది లక్ష్యం. దేశంలోని మొత్తం 2.5 లక్షల గ్రామపంచాయితీలకు బ్రాడ్‌బాండ్ ఇంటర్నెట్, పంచాయితీ స్థాయిల్ భారత్ నిర్మాణ్ కామన్ సర్వీస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
- గతేడాది జనవరి నాటికి 1,43,714 పంచాయితీలకు బ్రాడ్‌బాండ్ సౌకర్యం కల్పించారు. ఇక 62,302 గ్రామాలకుగాను 62,046 గ్రామాల్లో విలేజ్ పబ్లిక్ టెలిఫోన్ (వీపీటీ)లను అందించారు.
- టెలికం శాఖకు చెందిన యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ నిధి (యూఎస్ఓఎఫ్) నుండి ఈ స్కీమ్‌కు ఫండ్స్‌ను అందిస్తున్నారు. ఈ ఫండ్‌కు 2013-14 బడ్జెట్‌లో రూ. 3,000 కోట్లను కేటాయించారు.

### సత్వర సాగునీటి పథకం కేటాయింపులు

**2013-14 రూ. 1,207 కోట్లు**
**2012-13 రూ. 1,081 కోట్లు**

- 2005-09 మధ్య కోటి హెక్టార్లకు అదనంగా సాగునీటి వసతి కల్పించాలనేది లక్ష్యం. కేంద్ర జలవనరుల శాఖ నేతృత్వంలో ఇవి చేపడుతున్నాయి.
- ఇందులో 42 లక్షల హెక్టార్ల లక్ష్యాన్ని ఇప్పటికే కొనసాగుతున్న భారీ, మధ్య స్థాయి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా సాధించాలని ప్రణాళిక.
- మరో 10 లక్షల హెక్టార్లకు ప్రస్తుత ప్రాజెక్టుల విస్తరణ, ఆధునికీకరణతో పాటు కమాండ్ ఏరియా అభివృద్ధి, వాటర్ మేనేజ్‌మెంట్ ప్రక్రియల ద్వారా సాగునీటిని అందించాలని నిర్ణయించారు.
- 2008-09 మధ్య మరో 19.3 లక్షల హెక్టార్లు. 2009-10లో 18.5 లక్షల హెక్టార్లను సాగునీటి వసతి పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించారు. 2010-11లో వివిధ రాష్ట్రాలు 8.1 లక్షల హెక్టార్లకు సాగునీటి సౌకర్యం కల్పించినట్లు నివేదించాయి. ◆

# ఐరాస అవినీతి వ్యతిరేక ఒప్పందంపై సమీక్ష సమావేశం

## డా॥ జేపీకి ఆహ్వానం

ఐక్యరాజ్యసమితి అవినీతి వ్యతిరేక ఒప్పందం (యుఎన్‌సిఎసి) అమలు తీరును సమీక్షించటానికి కేంద్ర సిబ్బంది, ప్రజాఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వశాఖ అక్టోబర్ 30న న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న సమావేశంలో ప్రజాస్వామ్య సంస్కరణల పీఠం (ఎఫ్‌డీఆర్) ప్రధాన కార్యదర్శి, లోక్‌సత్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ పాల్గొంటున్నారు.

ఈ ఒప్పందం మీద భారత్ కూడా సంతకం చేసి ధృవీకరించిన సంగతి తెలిసిందే.

సమితి అవినీతి వ్యతిరేక ఒప్పందంలోని నిబంధనలకు భారతీయ చట్టాలు ఏమేరకు అనువుగా ఉన్నాయనే అంశంపై స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజ నాయకుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు మంత్రిత్వ శాఖ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసింది.

అవినీతి నిరోధక చట్టాన్ని, అవినీతిని ఎదుర్కోవటానికి ఉద్దేశించిన వ్యవస్థాగత ఏర్పాట్లని బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలను ఈ సమావేశంలో జేపీ ప్రధానంగా తెలియచేస్తారు. ఇందులో భాగంగా, ప్రభావశీలవైన, నిష్పాక్షికమైన దర్యాప్తు సంస్థలు, స్వతంత్ర ప్రాసిక్యూషన్, ప్రత్యేక కోర్టులు, అవినీతిపరులైన ప్రజాసేవకుల ఆస్తుల జప్తు, ప్రజావేగుల రక్షణకు చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలను జయప్రకాష్ నారాయణ్ వివరిస్తారని లోక్‌సత్తా పార్టీ వర్గాలు తెలిపాయి. ◆






# లోక్‌సత్తా పార్టీ



## జూబ్లిహిల్స్ నియోజకవర్గం

యశోద ఫౌండేషన్ & లోక్‌సత్తా ఆధ్వర్యంలో

## అండలేని వారికి ఉద్యోగ శిక్షణ

కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ.



సాంబి రెడ్డి
జూబ్లిహిల్స్ అధ్యక్షులు

అర్హత : 8 వ తరగతి, ఆ పైన

శిక్షణా సమయం : 2 నెలలు

శిక్షణా సమయంలో హాస్టల్ సౌకర్యం కలదు.

శిక్షణ అనంతరం
సూపర్ మార్కెట్స్, కాల్‌సెంటర్స్, ఫార్మసీ
సెక్టర్స్ లాంటి సంస్థలలో ఉద్యోగం

రాష్ట్రంలో ఎవరైనా ఈ శిక్షణ పొందవచ్చు.

వివరాలకు : 801 926 2858, 2354 8272 కు సంప్రదించండి.

# మోతీనగర్ డివిజన్ కమిటీ నియామకం




కూకట్‌పల్లి నియోజకవర్గం మోతీనగర్ డివిజన్‌లో లోక్‌సత్తా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము సత్తయ్య, ఇన్‌చార్జి ఎన్.శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి వంశీ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఓంశంకర్ మరియు సహాయ కార్యదర్శి బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మోతీనగర్ డివిజన్ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఎన్.శ్రీనివాసన్ మాట్లాడుతూ పార్టీకి అనుసంధానంగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి తోడ్పడుతూ డా॥ జయప్రకాష్ నారాయణ్‌ని అత్యధిక మెజారిటీతో గెలుపించడం కొరకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు ఎన్.సుబ్రహ్మణ్యం, జనార్దన్, జిలానీ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు న్యాయం జరగాలి




అనంతరపురం జిల్లా ప్రయోజనాలకై లోక్‌సత్తా పార్టీ నియోజక వర్గ కార్యదర్శి పులిచెర్ల నిజాంవలి 72 గంటల నిరవధిక నిరాహారదీక్ష చేపట్టారు. "ఒకనాడు రతనాలను రాశులుగా పోసి అమ్మిన అనంతపురం జిల్లా రాజకీయ నాయకుల తీవ్ర నిర్లక్ష్యం వలన నేడు కరువు జిల్లాలలో దేశంలోనే 2వ స్థానంలో ఉంది. ఇప్పటికైనా జిల్లా ప్రగతికై ఉద్యమించకపోతే, జిల్లా పూర్తిగా ఎడారిగా మారిపోయి భవిష్యత్ తరాలకు తీవ్ర అన్యాయం చేసిన వారమవుతాం" అని ఈ సందర్భముగా పులిచెర్ల నిజాంవలి అన్నారు. ఈ దీక్ష ద్వారా - 1) అనంతపురం జిల్లాలో ఐటిఐఆర్ ప్రాజెక్టును నెలకొల్పాలి. 2) అనంత ప్రాజెక్టు బడ్జెట్‌ను 8 వేల కోట్ల నుంచి 20 వేల కోట్లకు పెంచి వెంటనే అమలు చేయాలి. 3) సమాంతర కాలువను వెంటనే నిర్మించి జిల్లాకు 100 టిఎంసిల నీటిని కేటాయించాలి. 4) రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక హోదాను కల్పించి, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలి. 5) అధికార వికేంద్రీకరణలో భాగంగా శాసనసభ, సచివాలయం, హైకోర్టు- ఈ మూడింటిలో ఏదో ఒకటి అనంతపురంలో నెలకొల్పాలి. 6) అనంతపురంలో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించాలి. 7) సెంట్రల్ యూనివర్శిటీని అనంతపురంలో నెలకొల్పలని డిమాండ్స్‌ను ప్రభుత్వంపై వుంచారు. ఈ నిరాహారదీక్షకు జిల్లా ప్రజల నుండి మంచి మద్ధతు లభించింది.

ఈ కార్యక్రమంలో నాయకులు యన్.సత్యనారాయణ, ఆదిశేషు, పామిశెట్టి నాగరాజు, దాసరి సుధాకర్, ఇస్మాయిల్, అశోక్, డా॥ కె.కొండయ్య, శ్రీనాధ్, వనూరప్ప, సునీతాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో అభివృద్ధి కార్యక్రమాలు



కూకట్‌పల్లి నియోజకవర్గ శాసన సభ్యులు డా॥ జయప్రకాష్ నారాయణ్ ఉదయం 9 గం॥లకు కెపిహెచ్‌బి డివిజన్‌లో కార్పొరేటర్ దండమూడి వెంకట సామ్రాజ్యంతో కలిసి 18.4 లక్షలతో పలు నీటి అభివృద్ధి పనులు ప్రారంభించారు. మొదట కెపిహెచ్‌బి రోడ్డు నం.2 లో 2 లక్షలతో వాటర్ పైపులైను పనులు ప్రారంభించారు. తరువాత నుండి వరకు నీటి కాలుష్య నివారణ కోసం 5.4 లక్షలతో వాటర్ పైపులైను పనులు ప్రారంభించారు. తరువాత 6వ ఫేస్‌లో 5.5 లక్షలతో వాటర్ పైపులైను పనులు ప్రారంభించారు. తరువాత 2వ ఫేస్‌లో నుండి వరకు నీటి కాలుష్య నివారణ కోసం 5.5 లక్షలతో వాటర్ పైపులైను పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు డి.జి.యమ్. నాగభూషణం, జిహెచ్‌యంసి డిఈ శ్రీధర్, లోక్‌సత్తా నేతలు కొమ్ము సత్తయ్య, ఎన్.శ్రీనివాసన్, వంశా ప్రసాద్, పేరిచర్ల భవాని, జీవనలత, గంగాభవాని, సునీత, ప్రమోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు డిమాండ్




కూకట్‌పల్లి నియోజకవర్గ కార్యాలయంలో మహిళలు మరియు మహిళాసత్తా నేతలు అభయపై జరిగిన అఘాయిత్యం గురించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు కొన్ని డిమాండ్లతో కెపిహెచ్‌బి కాలనీ సీఐ కి లేఖ వ్రాసి సమర్పించారు. అందులోని కొన్ని డిమాండ్లు – కూకట్‌పల్లి నియోజకవర్గంలో అవసరమైన మేరా సీసీ కెమెరాలు పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలి. 2) నిందితుల ముఖ చిత్రాలు బహిర్గతం చేయాలి. 3) నిందితులకు ఖచ్చితంగా ఉరిశిక్ష విధించాలి. 4) పోలీస్ పెట్రోలింగ్ మహిళల భద్రత కోసం ఖచ్చితంగా అమలు పరచాలి. 5) మహిళల కోసం ప్రత్యేకమైన 24×7 ఎమర్జెన్సీ నెంబరు ఏర్పాటు చేయాలి.

ఈ డిమాండ్లను నెరవేర్చాలని మహిళాసత్తా ప్రత్యేకంగా కోరుచున్నది. ఈ కార్యక్రమంలో పేరిచర్ల భవాని, జీవనలత, గంగాభవాని, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కరకట్టల ఆధునికీకరణపై నిర్లక్ష్యం : లోక్‌సత్తా పార్టీ

కృష్ణానది కరకట్టల స్థాయి పెంచేందుకు మా నాయకుడు డా|| జయప్రకాష్ నారాయణ్‌గారు గతంలో చేసిన ప్రయత్నాలకు ప్రధాని మన్మోహన్‌సింగ్ సానుకూలంగ స్పందించినా, అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య, ప్రస్తుత ముఖ్యమంత్రి కిరణ్ పట్టించుకోవడం లేదని లోక్‌సత్తా పార్టీ నగర అధ్యక్షుడు బి.అశోక్ కుమార్ ఎద్దేవా చేసారు.

ముంపు ప్రాంతాలను లోక్‌సత్తా పార్టీ నాయకులు సందర్శించిన అనంతరం బి. అశోక్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ 2009లో కృష్ణాకు సుమారు 10.70 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిపడిందని దానితో కృష్ణలంక, రామలింగేశ్వర నగర్ పరివాహక ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయాయి అన్నారు. కృష్ణానది కరకట్టలో 18 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహ ఉధృతిని తట్టుకొనే విధంగా అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఉప్పులూరి రవితేజ, తూర్పు అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, కార్యదర్శి కె.కృష్ణమూర్తి, నాయకులు బి.మురళికృష్ణ, టి.ఫణీంద్ర, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సత్తా పార్టీ 7వ వార్షికోత్సవ సభ సందర్భంగా

## లోక్‌సత్తా టైమ్స్ ప్రత్యేక సంచిక

**లోక్‌సత్తా పార్టీ 7వ వార్షికోత్సవ సభ సందర్భంగా నవంబరు 16-30 తేదీలతో వెలువడే లోక్‌సత్తా టైమ్స్ ప్రత్యేక సంచికగా విడుదలవుతుంది. రాష్ట్రంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యలపై ప్రత్యేక వ్యాసాలతో, విశేష సమాచారంతో ఈ సంచికను రూపొందిస్తున్నాం.**

**ఇంకా ప్రకటనలు, వ్యాసాలు పంపదలచినవారు నవంబరు 10వ తేదీలోగా అందేలా పంపించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.**

**- సంపాదక వర్గం**

# లోక్‌సత్తా జాబ్‌మేళాకు విశేష స్పందన




లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాకు నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి విశేష స్పందన వచ్చింది. వెంగళరావునగర్ డివిజన్ యాదగిరి నగర్‌లోని పార్టీ పౌరసేవా కేంద్రంలో వివిధ కంపెనీలతో నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు మొత్తం 70 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, విజయ్‌రెడ్డి, రాజారామ్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిధుల లెక్కలు తేల్చండి

## సహ చట్టం ద్వారా లోక్‌సత్తా దరఖాస్తు




జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే ఇతర కార్పొరేటర్ల ద్వారా కొనసాగిన అభివృద్ధి లెక్కలు తేల్చాలని లోక్‌సత్తా పార్టీ జిహెచ్‌యమ్‌సి కి సహ చట్టం ద్వారా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో లోక్‌సత్తా నియోజకవర్గం అధ్యక్షులు బొంతు సాంబిరెడ్డి మాట్లాడుతూ, డా॥ జయప్రకాష్ నారాయణ్ తన ద్వారా జరిగిన రూ. 800 కోట్ల అభివృద్ధిని ప్రత్యేకంగా వెబ్‌సైట్‌లో పెట్టిన విషయం గుర్తు చేశారు.

# పోలీసు సంస్కరణలు అమలు చేస్తేనే నిజమైన నివాళి : లోక్‌సత్తా




పోలీసు సంస్కరణలు అమలు చేస్తేనే అమరవీరులకు నిజమైన నివాళి అవుతుందని లోక్‌సత్తా జూబ్లీహిల్స్, సనత్‌నగర్ కన్వీనర్‌లు బొంతు సాంబిరెడ్డి, హైమాప్రవీణ్‌లు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సంజీవరెడ్డినగర్‌లోని ఉమేష్‌చంద్ర విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు శాఖను నాలుగు విభాగాలు చేసి రాజకీయ పెత్తనం లేకుండా చేసినప్పుడే శాంతి భద్రతలు సాధ్యమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఉపాధ్యక్షుడు పూర్ణ, వి.వి.రాజు, నాయకులు మహేశ్వర్, రాజు, రామ్, లావణ్య, రమాదేవి పాల్గొన్నారు.

# కాలనీల్లో లోక్‌సత్తా నాయకుల పర్యటన

భారీ వర్షాల కారణంగా జలమయమైన పలు కాలనీలను లోక్‌సత్తా నాయకులు సందర్శించారు. చిలకలూరిపేట పర్యటనకు విచ్చేసిన జాయింట్ కలెక్టర్ వివేక్‌యాదవ్‌ను కలిసి మురికివాడల్లో ఉంటున్న వారికి వెంటనే నివేశన స్థలాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యదర్శి మాదాసు భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా రైతాంగాన్ని ఆదుకోండి : లోక్‌సత్తా

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వల్ల దాదాపుగా 25 మండలాల్లో రైతులు పూర్తిగా నష్టపోయారని, ఖరీఫ్ ప్రారంభం నుంచి వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో కొంత పంటను నష్టపోగా మిగిలినవి సర్వనాశన మయ్యాయంటూ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి బాబ్జీ కలెక్టర్ కాంతిలాల్ దండే దృష్టికి తీసుకువచ్చారు. పార్టీ బృందంతో కలెక్టర్‌ను కలిసిన ఆయన ఈ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి కె.దయానంద్, యువసత్తా జిల్లా అధ్యక్షుడు పి.వి.రమణ, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాన పార్టీలు రాజకీయ క్రీడలు నడుపుతున్నాయి

**విశాఖపట్టణం**

ప్రశాంతమైన రాష్ట్రంలో విభజన చిచ్చురేపిన ప్రధాన రాజకీయ పార్టీలను ప్రజలు నమ్మరని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యదర్శి భీశెట్టి బాబ్జీ పేర్కొన్నారు. అక్కయ్యపాలెం అబిద్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న సంక్షోభానికి ప్రధాన రాజకీయ పార్టీలు ఆడిన వికృత రాజకీయ క్రీడ ప్రధాన కారణమన్నారు. డా॥ జయప్రకాష్ నారాయణ్ రాసిన సంక్షోభమా.. సామరస్యమా.. కరపత్రాన్ని పార్టీ కార్యకర్తలు నగరంలో ప్రతి ఇంటికీ అందేటట్లు చూడాలన్నారు. లోక్‌సత్తా పార్టీ నగర అధ్యక్షుడు నాయుడు వేణుగోపాల్ మాట్లాడుతూ.. పార్టీ అధికార క్రీడలో భాగంగా కాకుండా రెండు ప్రాంతాల ప్రజలు విజేతలుగా ఉండాలని ఉద్దేశ్యంతో రాజ్యాంగ ప్రక్రియ ద్వారా పరిష్కారం కావాలని కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఎం.ఎస్.ఎన్.మూర్తి, ఎం.ఐ.అహ్మద్, గంటా నాగేశ్వరరావు, గొట్టిపాటి సాంబశివరావు, బొగ్గు శ్రీనివాసరావు, దాడి గంగాధర్, చిప్పడ ఉదయ్, భాస్కర్, రవికుమార్ పాల్గొన్నారు.



రాష్ట్ర కార్యాలయంలో నవంబరు 1 రాష్ట్ర అవతరణ దినోత్సవం



కూకటపల్లిలో పలు నీటి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో డా॥ జేపీ



గుంటూరులో లోక్‌సత్తా పార్టీ 7వ వార్షికోత్సవం



గచ్చిబౌలిలో పౌరసేవా కేంద్రం ప్రారంభించిన కటారి శ్రీనివాసరావు




జూబ్లీహిల్స్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఉద్యమం

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on 1st November, 2013



# హైదరాబాద్‌లో స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య రౌండ్‌టేబుల్

To,

Book-Post

PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad